TIMES OF VARTHA (07-05-24)ff_times of varha main (13-2).qxd 5/7/2024 5:48 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | మంగళవారం, 07- మే - 2024| సంపుటి : 16| సంచిక : 297| పేజీలు 09 | వెల : 6/-


# కాంగ్రెస్ బోనస్.. ఓ బోగస్

## నిలదీశాను కాబట్టే నా బిడ్డ అరెస్టు..

- బిజెపిని గెలిపించుకున్న నిజామాబాద్ లో ఏకాన పైసా అభివృద్ధి కాలే
- బీఆర్ఎస్ విజయం నిజామాబాద్ జడ్పీ స్థానం నుంచే శుభారంభమైంది
- మోడీ పాలనలో దేశ్ కా సత్యనాష్ అయింది
- బిజెపి మే అచ్చే దిన్ రాలేదు... సచ్చేదిన్ వచ్చాయి
- దేవుళ్ళ మీద ఓట్లు.. కేసీఆర్ కు తిట్లు తప్ప రేవంత్ కు వేరే పని లేదు
- నిజామాబాదులో బిజెపిని ఓడించాలి.. పులిబిడ్డ బాజిరెడ్డి గోవర్ధన్ ను గెలిపించాలి
- నిజామాబాద్ బస్సు యాత్ర రోడ్డు షో లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

గత పదేళ్లుగా అభివృద్ధి పథంలో నడుస్తున్న నిజామాబాదులో బిజెపిని గెలిపించుకున్న తర్వాత ఏకాన పైసా కూడా అభివృద్ధి కాలేదని తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్ కు మద్దతుగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్కు వద్ద ఏర్పాటుచేసిన బస్సు యాత్ర రోడ్ షో లో ఆయన మాట్లాడారు. భారత ప్రధానిగా నరేంద్ర మోడీ చేసిన 150 నినాదాలు ఒక్కటైనా అమలైందా అని ప్రజలను ప్రశ్నించారు. అవి అమలు కాలేదు కదా దేశ్ కా సత్యనాష్ అయిందని అన్నారు. భేటీ పడావో బేటి బచావ్ అనే నినాదం అపహాస్యం పాలవుతుందని, అంతట అత్యాచారాలు మితిమీరిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా బిజెపి పాలనలో అచ్చేదిన్ ఆయెంగే అన్నాడు కానీ దానికి భిన్నంగా సచ్చేదిన్ వచ్చాయన్నారు. పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకులతో పాటు జీఎస్టీ ని పెంచి ఆర్థిక భారాన్ని మోపుతున్న దురిస్థితి ఈ మోడీ పాలనలో మితిమీరి పోయిందన్నారు. వికసిద్భారత్, జన్ ధన్ యోజన వంటి ఎన్నో పథకాలు లబ్ధిదారులకు అందడం లేదన్నారు. ప్రధానమంత్రి అయిన తర్వాత ఒక్కో కుటుంబానికి రూ. 15 లక్షలు తమ ఖాతాల్లో జమ చేస్తానన్న మోడీ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ఇకపోతే గోదావరి నదిని తమిళనాడు రాష్ట్రానికి తరలిస్తానంటున్న మోడీ ఆలోచనను తిప్పి కొట్టాలంటే ఈ గోదావరి నది మీద నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి పులిబిడ్డ బాజిరెడ్డి గోవర్ధన్ ఉండి తీరాల్సిందేనని అన్నారు. పార్టీ స్థాపించిన తొలి తరుణంలో నిజామాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ తో మొదటి విజయం ఇక్కడి నుంచే ఆరంభమైందని, అప్పటినుంచి నిజామాబాద్ అంటే తనకు జీవితాంతం మర్చిపోలేని జిల్లా అని ఆయన గుర్తు చేశారు. భారతీయ జనతా పార్టీ నాయకులు గెలిస్తే మోడీ దగ్గర చేతులు కట్టుకొని నిలబడతారు తప్ప తమ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై మాట్లాడేందుకు నోరు కూడా విప్పరని అన్నారు. ఈ విషయంలో నవోదయ విద్యాసంస్థలు కావాలని వందల సంఖ్యలో నరేంద్ర మోడీకి లేఖ ద్వారా ప్రతిపాదించినప్పటికీ ఒక్క నవోదయ కూడా ఇవ్వలేదన్నారు. మెడికల్ కాలేజ్ విషయంలోనూ అదే అన్యాయం జరిగిందన్నారు. అలాంటప్పుడు బిజెపి మోడీకి ఓటు ఎందుకు వేయాలి అని ప్రజలను ప్రశ్నించారు. నిజామాబాద్ ఒకప్పుడు బంగారు జిల్లాగా అభివృద్ధి చెందిందని ప్రస్తుతం ఈ జిల్లాను గంగలో కలుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదు నెలలుగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన ఐదు గ్యారంటీల హామీలను పక్కన పెడితే అరచేతిలో వైకుంఠం చూపుతున్న దుస్థితిని రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద కాలువలు, కరెంటు కోతలు, మిషన్ భగీరథ వీటన్నిటి విషయంలో ప్రభుత్వం చేసే అమలు తీరు విఫలమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కళ్యాణ లక్ష్మి కింద ఇస్తానన్న తులం బంగారం తుస్సుమన్నది.. బోనస్ బోగస్ అయిపోయిందని అపహసించారు. ప్రస్తుతం తెలంగాణలో కష్టాలను ఎదుర్కొంటున్న కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న సందర్భాలు ప్రారంభమయ్యాయి అన్నారు. దీని వెనుక కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలన కాదా అని ప్రజలను ప్రశ్నించారు. అయితే బంద్ అయిపోయిన రైతుబంధు కేసీఆర్ రథం ఎక్కగానే భయంతో దెబ్బకు దయ్యం వదిలిందని, దీంతో సీఎంకు వణుకు పుట్టి రైతు బంధు నిధులు మంజూరు చేశారన్నారు. ఇకపోతే రైతుబంధు పథకం 5 ఎకరాల లోపు వారికి మాత్రమే ఇస్తానంటున్న సీఎం ఆపై ఎకరాల సాగు భూముల రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. వీటన్నింటినీ తిరిగి సాధించుకోవాలంటే బీఆర్ఎస్ గెలవాలని, కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి పిడికిలి బిగించి పోరాటం చేస్తేనే అన్ని

మిగతా 8లో..

# మోడీ గ్యారెంటీకి వారెంటీ లేదు

- రాష్ట్రానికి కేంద్రం గాడిద గుడ్డునిచ్చింది
- బలహీనవర్గాలకు ఈటల ఏం చేశారు
- అంబర్‌పేట, ఉప్పల్ రోడ్‌షోలో సీఎం రేవంత్‌రెడ్డి




**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

మోదీ గ్యారంటీలకు వారంటీ అయిపోయిందని, దేశవ్యాప్తంగా మతతత్వ పార్టీగా ముద్రపడ్డ బీజేపీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని టీపీసీసీ చీఫ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఇక పోటీ తప్ప సీటుకు అవకాశమే లేని బీఆర్ఎస్ పార్టీ చెల్లని రూపాయిగా మారిందని విమర్శించారు. సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలోని అంబర్ పేట తిలక్‌నగర్ నుంచి ఫీవర్ ఆసుపత్రి వరకు కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా ముఖ్యమంత్రి రోడ్‌షో నిర్వహించారు. అశేష జనసందోహం మధ్య జై కాంగ్రెస్ నినాదాలతో కార్యకర్తలు హోరెత్తించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. గతంతో కూడా కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందనీ, అందుకు ప్రజలముందు అన్ని ఆధారాలు కనిపిస్తున్నాయని అన్నారు. హైదరాబాద్‌లో ఔటర్ రింగ్ రోడ్డు, ఫార్మా పరిశ్రమలు వచ్చాయని తెలిపారు. గతంలోనే హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి జలాలు తీసుకొచ్చామని చెప్పారు. మెట్రో రైలు కూడా రావడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని రేవంత్‌రెడ్డి వివరించారు. ”పదేళ్లుగా మోదీ అధికారంలో ఉన్నా కిషన్ రెడ్డి అంబర్ పేట్ బ్రిడ్జి ఎందుకు పూర్తి చేయించలేదు? హైదరాబాద్ నగరంలో వరదలు వస్తే అణా పైసా పేదలకు ఇప్పించలేదు.. బండి పోతే బండి ఇస్తానన్న అరగుండు జాడ లేకుండా పోయారు.. కిషన్ రెడ్డి మళ్లీ ఎంపీ అయినా హైదరాబాద్ నగరానికి, అంబర్ పేట్ కు ఒరిగేదేం లేదు.. కాంగ్రెస్ హయాంలోనే ఈ నగరం విశ్వనగరంగా అభివృద్ధి చెందింది. ఔటర్ రింగ్ రోడ్డు, అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం జరిగింది కాంగ్రెస్ హయాంలోనే.. అంబర్ పేట్ అంటే హనుమంతన్న.. హనుమంతన్న అంటే అంబర్ పేట్.. వచ్చే బతుకమ్మ పండుగ అంబర్ పేట్ బతుకమ్మ కుంటలోనే జరిగేలా చేసే బాధ్యత నాది.. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయం.. రాహుల్ ప్రధాని కావడం ఖాయం” అని సీఎం ధీమా వ్యక్తం చేశారు. ”దానం నాగేందర్‌ను లక్ష మెజార్టీతో గెలిపించండి.. నాగేందర్‌ను కేంద్ర మంత్రిని చేసే బాధ్యత నాది.. మోదీ గ్యారంటీకి వారంటీ అయిపోయింది.. మన దేశంలో ఆకలి కేకలు ఎక్కువని సర్వేలు తేల్చాయి.. బీఆరెస్ పని అయిపోయింది.. అది చచ్చిన పాముతో సమానం.. కాంగ్రెస్ ఏమీ చేయలేదని కేటీఆర్ అంటుండు.. కేటీఆర్.. నువ్ చీర కట్టుకుని ఆర్టీసీ బస్సు ఎక్కు.. నిన్ను టికెట్ అడిగితే కాంగ్రెస్ గ్యారంటీలను అమలు చేయనట్లు.. అడగకపోతే గ్యారంటీలు అమలు చేసినట్లు.. తండ్రి, కొడుకులు ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు.. మోసాల కాలం చెల్లింది.. ఇక మిమ్మల్ని నమ్మేవారు ఎవరూ లేదు.. తెలంగాణకు బీజేపీ ఇచ్చింది.. మోదీ తెచ్చింది ఏమీ లేదు.. గాడిద గుడ్డు తప్ప” అని ఆ రెండు పార్టీలపై రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి కర్రు కాల్చి వాత పెట్టాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు.

### మల్కాజిగిరి పార్లమెంట్‌ను బీజేపీకి తాకట్టు ?

బీఆరెస్ పార్టీ అధికారంలో ఉండి పదేళ్ళ పాటు అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని దోచుకు తినడం తప్ప మరేమీ చేయలేదని, మల్కాజిగిరి పార్లమెంట్‌ను బీజేపీకి తాకట్టు పెట్టింది కేసీఆరేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రాత్రి ఉప్పల్ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ, బీఆరెస్ ఒక దిష్టిబొమ్మను ముందు పెట్టింది తప్ప.. ఎన్నికల్లో పోటీ చేయడంలేదని విమర్శించారు. ”అయ్యా.. ఈటెల రాజేందర్.. 2001 నుంచి 2021 వరకు ఇరవైఏళ్లు కేసీఆర్ తో కలిసి తెలంగాణను విధ్వంసం చేసింది మీరు కాదా..? మీకు పంపకాల్లో పంచాయితీతో విడిపోయారు తప్ప ప్రజల కోసం కాదు.. 2021లో వరదలు వచ్చి ఈ ప్రాంతం మునిపోతే ఆనాడు ఈటెల పట్టించుకున్న పాపాన పోలేదు.. పదేళ్లు మంత్రిగా ఉండి ఏనాడైనా ఉప్పల్ కు వచ్చావా..? నువ్ ఏం చేశావని.. ఏం తెచ్చావని మల్కాజిగిరి ప్రజలను ఓటు అడుగుతావ్. ఓటు అడిగే హక్కు నీకు లేదు” అని రేవంత్ మండిపడ్డారు.

## నేటి నుంచి ఎప్‌సెట్

### అమలులో నిమిషం నిబంధన

రాష్ట్రంలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఇఎపిసెట్ పరీక్షలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 11వ వరకు ఈ పరీక్షలు కొనసాగనున్నాయి. మంగళ, బుధవారాలో(మే 7,8) తేదీలలో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి, ఈ నెల 9, 10,11 తేదీలలో ఇంజనీరింగ్ విభాగానికి పరీక్షలు నిర్వహిస్తారు. రాష్ట్రంలో ఇఎపిసెట్ పరీక్షకు ఈ ఏడాది 3,54,803 మందికి దరఖాస్తు చేసుకోగా, ఇంజనీరింగ్ విభాగానికి 2,54,543 మంది, అగ్రికల్చర్, ఫార్మా విభాగానికి 1,00,260 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఎఇపిసెట్ పరీక్షలు 21 జోన్లలో పరీక్ష నిర్వహిస్తుండగా.. వీటిలో తెలంగాణలో 16, ఎపిలో 5 జోన్లు ఉన్నాయి. అగ్రికల్చర్, ఫార్మాకు135, ఇంజినీరింగ్‌కు 166 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది బయోమెట్రిక్‌తో పాటు ఫేషియల్ రికగ్నేషన్ ద్వారా అభ్యర్థుల గుర్తింపును అమలు చేస్తున్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యుత్ అంతరాయం లేకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

**అమలులో నిమిషం నిబంధన :** రోజుకు రెండు సెషన్ల చొప్పున పరీక్షలు నిర్వహిస్తారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండో సెషన్ ఉంటుంది. పరీక్షా సమయానికి 90 నిమిషాల ముందు అంటే ఉదయం 7.30 గంటల నుంచే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. కనీసం 20 నిమిషాల ముందే కేంద్రానికి చేరుకోవాలని విద్యార్థులకు కన్వీనర్ సూచించారు. విద్యార్థుల వివరాల పరిశీలనకు 20 నిమిషాల సమయం పడుతుందని, కాబట్టి విద్యార్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు ఉదయం సెషన్‌కు 9 గంటల వరకు రిపోర్టింగ్ చేయాలి. ఆ తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించమని స్పష్టం చేశారు.

## బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతే

- గోదావరి నీళ్లతో ఖమ్మం జిల్లా రైతుల కాళ్లు కడుగుతాం
- అబద్ధాల పునాదులపై పుట్టిన బీఆర్ఎస్
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**

లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బోనకల్ మండల కేంద్రంలో జరిగిన కార్నర్ మీటింగ్ లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, లు మాట్లాడుతూ,కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఖమ్మం జిల్లాలో కలిశారు, మరో పార్టీ అభ్యర్థికి ఇక్కడ స్థానం లేదు. రాష్ట్రంలో టిఆర్ఎస్ అడ్రస్ గల్లంతు, ఒక్క సీటు గెలిచే పరిస్థితి లేదు, ఆ పార్టీ అభ్యర్థి కేంద్ర మంత్రి ఎలా అవుతాడు రాజీవ్, ఇందిరా సాగర్ ప్రాజెక్టుల రీ డిజైన్ పేరుతో అంచనాలను 25 వేల కోట్లకు పెంచి ఖమ్మం జిల్లాకు చుక్క నీరు ఇవ్వని దుర్మార్గులు బి ఆర్ ఎస్ నేతలు గోదావరి నీళ్లతో ఖమ్మం జిల్లా రైతుల కాళ్లు కడుగుతాం పదేళ్లు పాలించిన మీరు ఏనాడైనా మొదటి వారంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు వేశారా అబద్దాల పునాదులపై పుట్టిన బీ ఆర్ఎస్ రైతుబంధుపై కాకిలా అరుస్తోంది ఎన్నికల కోడ్ ముగియగానే ఎమ్మెల్యేలు ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజలు చేస్తారు. ఖమ్మం జిల్లాలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్, కమ్యూనిస్టుల మధ్య నువ్వా నేనా అన్నట్టు పోటీ ఉండేది. ఇవాళ కాంగ్రెస్ కమ్యూనిస్టులు కలిసి పార్లమెంటు ఎన్నికల్లో నిలబడ్డారు ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో ఇంకో పార్టీ అభ్యర్థి ఓట్లు అడిగేందుకు స్థాన ఉందా అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రశ్నించారు. కాంగ్రెస్ సిపిఎం సిపిఐ తో పాటు కూటమికి తెలుగు తమ్ముళ్లు సైతం మద్దతు ఇస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ఒక్క సీటు గెలిచే పరిస్థితి లేదు. ఇవాళ ఏం చూసుకొని ఖమ్మం జిల్లాలో ఆ పార్టీ అభ్యర్థి పోటీ చేస్తున్నాడు, లో గెలిచిన టిఆర్ఎస్ అభ్యర్థి కేంద్రంలో మంత్రి ఎలా అవుతాడని ప్రశ్నించారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ అడ్రస్ గల్లంతయింది. కారు గ్యారేజ్ కి వెళ్ళింది. స్టీరింగ్ ఒకరు టైర్లు ఒకరు ఊడ తీసుకొని వెళ్ళిపోయారు, ఇక ఈ రాష్ట్రంలో కారు గురించి ఆలోచన చేయాల్సిన అవసరం లేదన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలోని ప్రభుత్వాలు ఏ విధంగా అభివృద్ధి చేశాయో

మిగతా 8లో..

## ఎంఎల్‌సి కవితకు మళ్లీ చుక్కెదురు



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు చుక్కెదురైంది. ఈ కేసుకు సంబంధిం చి మనీ లాండరింగ్ కేసులో సిబిఐ, ఇడి కేసుల్లో ఆమెకు బెయిల్ ఇచ్చేందుకు రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. ఆమెకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ న్యాయ మూర్తి జస్టిస్ కావేరి బవేజా సోమవారం తీర్పు వెలువరిం చారు. ఈ కేసుల్లో వేర్వేరుగా కవిత బెయిల్ పిటిషన్లు దాఖలు చేయగా న్యాయ స్థానం మే 2న తీర్పు రిజర్వ్ చేసింది. ఎన్నికల నేపథ్యంలో స్టార్ క్యాంపెయినర్ ప్రచారంలో పాల్గొనాల్సి ఉందని కవిత వెల్లడించారు. మహిళగా పిఎం ఎల్‌ఎ సెక్షన్ 45 ప్రకారం బెయిల్ కు అర్హత ఉందన్నారు. ఈ పిటిషన్‌పై విచారించిన న్యాయస్థానం బెయిల్ పిటిషన్లను తోసిపుచ్చింది. కవిత బెయిల్ పిటిషన్లపై ఏప్రిల్ 22న కోర్టులో వాదనలు జరగ్గా తీర్పును మే 2 కు రిజర్వ్ చేసింది. ఆ రోజు విచారణ సందర్భంగా మే 6వ తేదీకి తీర్పు రిజర్వ్ చేసింది. ఈ కేసులో కవితను మార్చి 15న ఇడి అరెస్ట్ చేయగా ఏప్రిల్ 11న సిబిఐ అరెస్ట్ చేసింది. ఈ క్రమంలో ఆమె రెండు బెయిల్ పిటిషన్లు వేశారు. ప్రస్తుతం ఆమె జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తీహార్ జైలులో ఉన్నారు. ఏప్రిల్ 22న విచారణ సందర్భంగా కవిత బెయిల్ పిటిషన్లపై ఆమె తరఫు లాయర్లతో పాటు ఇడి, సిబిఐ తరఫున లాయర్లు సైతం వాదనలు వినిపించారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే కవితను అరెస్ట్ చేశారని, ఇడి కస్టడీలో ఉండగానే సిబిఐ ఆమెను అరెస్ట్ చేసిందని కోర్టుకు ఆమె తరఫున న్యాయవాది సింఘ్వి వాదించారు. బిఆర్ఎస్‌కు కవిత స్టార్ క్యాంపెయినర్ అని ఆమెకు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ’మహిళగా కల్వకుంట్ల కవిత బెయిల్‌కు అర్హురాలు. ఆమె అరెస్ట్ నుంచి విచారణ వరకు ఎటువంటి సాక్ష్యం లేదు. కవిత అరెస్ట్‌కు సరైన ఆధారాలు లేవు. ఆధారాలు లేకుండానే కవితను అరెస్ట్ చేశారు’ అంటూ కోర్టుకు వెల్లడించారు. ఇడి కస్టడీలో ఉండగానే ఎందుకు సిబిఐ అధికారులు ఆమెను అరెస్ట్ చేశారని, అరెస్ట్ చేయాల్సిన అవసరం లేదన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
07-05-2024


## కట్టుదిట్టమైన భద్రత నడుమ కంట్రోల్ యూనిట్ల తరలింపు



**పర్యవేక్షించిన కలెక్టర్, అదనపు కలెక్టర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు మధ్య జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ నుంచి నిజామాబాద్ లోక్ సభ స్థానం పరిధిలోని ఆయా శాసనసభ నియోజకవర్గాలకు అదనపు కంట్రోల్ యూనిట్లు తరలించారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ ల పర్యవేక్షణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీ ఏర్పాట్ల నడుమ తరలింపు ప్రక్రియ నిర్వహించారు. అంతకుముందు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్ ఐ సీ హాల్ లో సప్లిమెంటరీ రాండమైజేషన్ జరిపారు. ఆ జాబితాను అనుసరిస్తూ కంట్రోల్ యూనిట్లను నియోజకవర్గాల బాధ్యులకు అప్పగించగా, పోలీసు బందోబస్తు నడుమ వాటిని నియోజకవర్గ కేంద్రాలకు తరలించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా ఈ.సీ సూచనలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా కంట్రోల్ యూనిట్లను తరలించారు. వాస్తవానికి ఇప్పటికే అన్ని సెగ్మెంట్లకు ఈవీఎంల తరలింపు పూర్తయ్యింది. అయితే కమిషనింగ్ ప్రక్రియ సందర్భంగా పలు కంట్రోల్ యూనిట్లలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో అదనపు కంట్రోల్ యూనిట్లను కేటాయించడం జరుగుతోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. అదనపు ఈవీఎం లు సెక్టోరల్ అధికారుల వద్ద అందుబాటులో ఉంటాయని, పోలింగ్ సమయంలో ఎక్కడైనా ఈవీఎంలలో సాంకేతిక సమస్య తలెత్తితే, నిమిషాల వ్యవధిలోనే సెక్టోరల్ అధికారులు సంబంధిత పోలింగ్ స్టేషన్ కు చేరుకుని తమ వద్ద రిజర్వ్ లో ఉండే ఈవీఎం ను కేటాయిస్తారని అన్నారు. ఈ ప్రక్రియలో కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుక బాజిరెడ్డిని గెలిపించాలి

**జడ్పీ చైర్మన్ విట్ఠల్ రావు...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





గత అసెంబ్లీ ఎన్నికల్లో 4సార్లు ఎమ్మెల్యేగా,ఏప్రాంతంలో నిలబడ్డా ఎన్నికైన నాయకుడు ఎవరైనా ఉన్నారంటే ఆయన బాజిరెడ్డి గోవర్ధన్ అని పార్లమెంట్ సమావేశాల్లో ప్రశ్నించే గొంతుక కావాలంటే బిఆరెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ను గెలిపించాలని జడ్పీ చైర్మన్ దాదన్నగారి విట్ఠల్ రావు పేర్కొన్నారు.ఈ మేరకు బిఆరెస్ పార్టీ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీపీ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆరెస్ ప్రచార కార్యక్రమం సోమవారం నెహ్రూనగర్ గ్రామంలో నిర్వహించారు. ఈ మేరకు జడ్పీచైర్మన్ దాదన్న గారి విట్ఠల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇంటింటికి తిరుగుతూ బిఆరెస్ కు ఓటయ్యాలని కోరారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బాజిరెడ్డి గోవర్ధన్ 4సార్లు ఎక్కడ నిలబడ్డా గెలిచాడని, ఆయన ప్రశ్నించే గొంతుక అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు మొత్తం కూడా అబద్ధాలే అని వాటిని అమలు చేయలేని పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని అన్నారు. బీజేపీ హిందూ,ముస్లింలను విడదీస్తుందని అన్నారు.నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాజిరెడ్డి గోవర్ధన్ ఎక్కడ నిలబడ్డా గెలిచే సత్తా ఉన్నాడని అన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన420 హామీలు ఏవీ అమలయ్యే పరిస్థితి లేదన్నారు. ఎంపీ అరవింద్ తో ఒప్పందం చేసుకొని అడ్డదారిలో సుదర్శన్ రెడ్డి గెలిచాడని అన్నారు.బిఆరెస్ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని కార్యకర్తలు అధైర్యపడవద్దని కార్యకర్తలను కడుపులో పెట్టుకొని కాపాడుకొనేందుకు కేసీఆర్10 కోట్ల నిధిని ఏర్పాటు చేశారన్నారు.రేవంత్ రెడ్డి మాయమాటలు నమ్మి కాంగ్రెస్‌కు ఓటు వేశారని,తాము పనిచేసి ఒడిపోయామన్నారు.కాంగ్రెస్ పార్టీ వస్తే మార్పు కనిపిస్తుందని చెప్పారని భగీరథ నీళ్లు, కరెంట్ బంద్ చేసి కాంగ్రెసోళ్లు మార్పు తెచ్చారని ఎద్దేవాచేశారు. ఒక్కొక్కరు బిఆరెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కు 100 ఓట్లు వేయించాలని, ఇక రెండోసారి మోసపోవదాని బోధన్ నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా లేరని అన్నారు. ప్రజలకోసం పోరాడే వాళ్లకు ఓటేయ్యాలని, అది కేవలం బిఆరెస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ తోనే సాధ్యమన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓటువేస్తే బీజేపీ గెలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ఇమ్రాన్,నాయకులు శేఖర్ రాజు, ఆకుల శ్రీనివాస్,హన్మాండ్లు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ ఫీజ్ తగ్గించు మన్నందుకు దాడి

**క్షతగాత్రులను ప్రభుత్వఆసుపత్రి తలైంపు.**

**పోలిస్టేషన్లో కేసు నమోదు**



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

మాక్లూర్ మండల ఓ ప్రయివేట్ స్విమ్మింగ్ పూల్ నిర్వాహకులు పర్యాటకులపై దాడి చేసిన ఘటన వెలుగు చూసింది. మాక్లూర్ ఎఎస్ఐ గంగాధర్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలాయున్నాయి. మాక్లూర్ మండలం మదనపల్లి గ్రామంలో చోటు చేసుకున్న ఘటన వెలుగు చూసింది.స్థానికంగా ఉన్న ప్రైవేట్ స్విమ్మింగ్ పూల్ కు ఆదివారం నిజామాబాద్ రూరల్ మండల తిరుమనపల్లి గ్రామానికి చెందిన రాజేష్ నవీన్ రంజిత్ లింబాద్రి అనే నలుగురు యువకులు మదనపల్లిలోని సుభాష్ గార్డెన్ కు స్విమ్మింగ్ కోసం వెళ్లారు. అక్కడ ధరలను చూసి యాజమాన్యం దగ్గరికి వెళ్లి గత సంవత్సరం తక్కువ ఉన్న ధరలను ఈసారి అమాంతం పెంచేశారని ధర తగ్గించాలని కోరినట్లు దాంతో ఆ స్విమ్మింగ్ పూల్ యాజమాన్యం వారి మాటను లెక్క చేయకుండ .ఆ నలుగురు యువకులను క్రూరంగా ఓ గదిలో బంధించి అక్కడే ఉన్న తమ ప్రైవేట్ బౌన్సర్లతో దాడిచేసినట్లు తెలిపారు.దీంతో తీవ్ర గాయాలైన ఆ యువకులను చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనితో ఇరువుపై మాక్లూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైనట్లు ఎ ఎస్ ఐ గంగాధర్ తెలిపారు .

# మూడు ప్రాంతాలలో ఎన్ఫోర్స్మెంట్ దాడులు



**2.32 కేజీల ఆల్ప్రాజోలం, 530 గ్రాముల క్లోరల్ హైడ్రేట్, 4 వాహనాలు, 5 మొబైల్స్ స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ సోమిరెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాలలో ఎన్ఫోర్స్మెంట్ దాడులు నిర్వహించినట్లు నిజామాబాద్ రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ సోమిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమకు అందిన విశ్వాసనీయ సమాచారం మేరకు కల్లులో కలిపే నిషేధిత మత్తు పదార్థం ఆల్ప్రా జోలం పలువురు వ్యక్తుల వద్ద ఉన్నట్లు, దానిని రవాణా చేస్తూ అవసరమైన వారికి విక్రయిస్తున్నారని సమాచారం అందినట్లు తెలిపారు. అయితే అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ బృందాలు మూడు టీములుగా విడిపోయి ఏకకాలంలో మూడు ప్రదేశాలలో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడులలో ఐదుగురు వ్యక్తులు ఉన్నారని వారిలో గొల్లపల్లి యాదగిరి గౌడ్, తాటికొండ నరసయ్య, చెగ్గారి రాజేందర్ గౌడ్, చేవూరి నాగరాజుగౌడ్, గడ రాజేష్ కుమార్, సుప్పని నవీన్ కుమార్, షేక్ హుస్సేన్, శంకర్ ల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇందులో చెగ్గారి రాజేందర్ గౌడ్, చేవూరి నాగరాజుగౌడ్, శంకర్ పరారీలో ఉన్నట్లు ఆయన వివరించారు. వీరందరి నుంచి 2.32 కేజీల ఆల్ఫ్రోజోలం, 530 గ్రాముల క్లోరల్ హైడ్రేట్, నాలుగు ద్విచక్ర వాహనాలు, 5 మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని సంబంధిత పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు నిజామాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ సోమిరెడ్డి పర్యవేక్షణలో, ఎన్ఫోర్స్మెంట్ బృందాలలో చంద్రబాబు నాయక్ ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ పి. స్వప్న, సీఐ ఏ. వెంకటేష్, ఎస్సై నరసింహ చారి, హెడ్ కానిస్టేబుల్ నారాయణరెడ్డి, భోజన్న ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధిహామి కూలీలవద్ద ఎన్నికల ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల కేంద్రము, ఉపాధిహామీ కూలీల వద్ద, భారతరాష్ట్ర సమితి కార్యకర్తలు, నాయకులు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాక్లూర్ మాజీ సర్పంచ్ బోయినిపల్లి అశోక్ రావు, ఆధ్వర్యములో,మాక్లూర్ చింతల చెరువులో ఉపాధిహామి కూలీల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించి, కారు గుర్తు ఓటేసి, నిజామాబాద్ బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి బాజీ రెడ్డి గోవర్ధన్ గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాక్లూర్ మాజి సర్పంచ్ మాట్లాడుతూ, బి ఆర్ ఎస్ పాలనలలో ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధిపనులను వివరించారు.ఎంపీ గా బాజిరెడ్డి గోవర్ధన్ గెలుస్తే నిజామాబాద్, ఆర్మూర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. కార్యక్రమములో వీరితోపాటు మండల కొఆప్షన్ మెంబర్ కోక హైమద్,బి ఆర్ ఎస్ మాక్లూర్ గ్రామ శాఖ అధ్యక్షులు తాజు, మండల మాజీ బిఆర్ఎస్ అధ్యక్షులు తిరుమల నర్సాగౌడ్, మాజీ విడిసి అధ్యక్షులు దర్గల సాయిలు, రాచర్ల గంగారాం, ఎడపల్లి అబ్బులు, ఊరడి పెద్దులు (నడిపి), సీనియర్ నాయకులు మండల మైనార్టీ అధ్యక్షులు కరీం, ఎస్ ఎం సి ఛైర్మెన్ దత్తు,కొత్తరజామొల్ల రాజు(2020 ),రాజు,డక్ ఫారం గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## రేపు 8 న సి ఎం రేవంత్ రెడ్డి రోడ్ షో..

**అధిక సంఖ్యలో మండల మహిళలు రైతులు,**

**నాయకులు కార్యకర్తలు, భారీగాతరలిరావాలి.**

**మాక్లూర్ మండల బ్లాక్ అధ్యక్షులు, వెంకటేశ్వర్ రావు.**

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.



నిజామాబాద్ కాంగ్రేస్ ఎంపీ అభ్యర్థి తాటిపత్రి జీవన్ రెడ్డిని లక్ష మెజారిటీతోగెలిపించాలని మండల బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు, వెంకటేశ్వర్ రావు పిలుపు నిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఈ నెల8న తెలంగాణ ముఖ్యమంత్రి సీఎంరేవంత్ రెడ్డి,ఆర్మూర్ రోడ్ షో కార్నర్మీటింగ్ కు హాజరు కాను న్నట్లు వారు తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు మామిడిపల్లి చౌరస్తా నుండి, అంబేద్కర్ చౌరస్తా వరకు,జరిగే రోడ్ షోకు, ప్రజలు, రైతులు, మహిళలు, నాయకులు,ఎ కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. సీఎంరేవంత్ రెడ్డి తో పాటు,జిల్లా పిసిసిఅధ్యక్షుడు మానాలమోహన్ రెడ్డి,బోధన్ ఎమ్మెల్యే, సీనియర్ నాయకులుఅ సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, హాజరవుతున్నట్లు వారన్నారు. గతంలో సీఎం కేసీఆర్ కూతురు కవితను ఓడించినట్లే, ఎంపీ అరవింద్ ను ఈఎన్నికల్లో ప్రజలే ఓడిస్తారని చెప్పారు.సీఎంరేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిపార్లమెంట్ కు పంపే విధంగా,ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త బూతుస్థాయిలో పనిచేయాలని వారన్నారు.

## అబ్జర్వర్ సమక్షంలో సీ.యూల సెకండ్ ర్యాండమైజేషన్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో సోమవారం సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ సమక్షంలో అదనపు కంట్రోల్ యూనిట్ల రెండవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ర్యాండమైజేషన్ ప్రక్రియలో గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి తరపున ప్రతినిధులు హాజరయ్యారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఆర్మూర్, బోధన్ అసెంబ్లీ నియోజకవర్గాలకు అదనంగా 15 చొప్పున కంట్రోల్ యూనిట్లు, బాల్కొండకు 40, నిజామాబాద్ అర్బన్ కు 35, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి 20 సీ.యూ లు అదనంగా అందుబాటులో ఉంచడం జరుగుతోందని కలెక్టర్ వివరించారు. ఈ అదనపు సీ.యూ లు సెక్టోరల్ అధికారుల వద్ద రిజర్వ్ లో ఉంచడం జరుగుతుందని, పోలింగ్ సమయంలో ఎక్కడైనా ఈవీఎంలలో సాంకేతిక సమస్య తలెత్తితే, నిమిషాల వ్యవధిలోనే సెక్టోరల్ అధికారులు సంబంధిత పోలింగ్ స్టేషన్ కు చేరుకుని తమ వద్ద రిజర్వ్ లో ఉండే సీ.యూలను సమకూరుస్తారని కలెక్టర్ తెలిపారు. కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో కమిషనింగ్ ప్రక్రియ పూర్తయిన మీదట సాంకేతిక సమస్యలు ఏర్పడిన సీ.యూల సంఖ్యను బట్టి అదనపు యూనిట్లు కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంతోష్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

**పార్టీ కండువాతో ఆహ్వానించిన ఈరవత్రి అనిల్**


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇందులో భాగంగా టిఆర్ఎస్ పార్టీ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, సాయిబాబా మందిర చైర్మన్ మాదని శ్రీధర్ గుప్తా, డైరెక్టర్లు శోభ, గాంధారి శ్రీధర్, మాజీ డైరెక్టర్లు సీత శివ, 35వ డివిజన్ టిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ గాంధారి రాహుల్, సెక్రెటరీ అరవింద్, మేక చంద్రయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్, తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ చైర్మన్ చేతులమీదుగా పార్టీ కండువాతో వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు కేశ వేణు, విక్కీ యాదవ్, నరాల రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన యూత్..

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా



మే (6) పోచంపాడు గ్రామ మైనార్టీ సోదరులు మరియు యువకులు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరినారు ఈ సందర్భంగా బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించి. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పడం జరిగింది పోచంపాడు మాజీ సర్పంచ్ రమేష్ జాన్ బాబు చందు ఇమ్రాన్ ఆధ్వర్యంలో చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ఎంపీ బరిలో ఈ జీవన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని ఖాదర్ మజీద్ బళ్లారి చందు శ్రీను సమీ పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో చందు రమేష్ ఇమ్రాన్ సంతోష్ డాక్టర్ వహీద్ జాన్ బాబు సీనియర్ నాయకులు పాల్గొన్నారు....

TIMES OF VARTHA (07-05-24)ff_times of varha main (13-2).qxd 5/7/2024 5:48 AM Page 3



# ప్రజా వ్యతిరేక బీజేపీ, ఆరెస్సెస్, ఎన్డీఏలను ఓడించండి



## సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బీజేపీ, ఆరెస్సెస్, ఎన్డీఏ శక్తులను ఓడించాలని పిలుపునిస్తూ సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నగర కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ... నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా దేశ ప్రజలను నిలువు దోపిడీ చేసిందన్నారు. వివిధ ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు అమ్మేసిందన్నారు. వివిధ రాష్ట్రాలు, దేశ ప్రజలు డిమాండ్ చేస్తున్నా కులగణన చేపట్టలేదన్నారు. 2014లో 65/- పెట్రోల్, 52/- డీజిల్, 410/- గా వున్న గ్యాస్ ధరలను తగ్గిస్తానని అధికారం లోకొచ్చి ధరలు తగ్గించకపోగా పెట్రోలు 110/-, డీజిల్ 100/-, గ్యాస్ 1100/- చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువులు ధరలన్నీ రెట్టింపు చేశాడన్నారు. నల్లధనం వెనక్కి తీసుకొస్తానని, అవినీతిని రూపుమాపుతామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు తెస్తామని హామీలిచ్చిన నరేంద్ర మోడీ, ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. వాటి గురించి మాట్లాడకుండా దేవుడు, మతం పేరుతో ప్రజల్ని రెచ్చగొట్టడం సిగ్గుచేటన్నారు. బీజేపీ చట్టబద్ధంగా అవినీతిని ప్రోత్సహిస్తూ, ఎలక్ట్రోరల్ బాండ్ల పేరుతో వేలకోట్ల ముడుపులను సమకూర్చుకున్నదని ఆరోపించారు. బీజేపీ, ఆరెస్సెస్ శక్తులు మళ్లీ మూడవసారి ఎన్నికల్లో గెలిస్తే దేశంలో ఇక కనీస ప్రజాస్వామ్యం, హక్కులు లేకుండా పోతాయన్నారు. మతాల ఎజెండా చుట్టే పాలనసాగి, ప్రజల అవసరాలు కనుమరుగు అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజావ్యతిరేక బీజేపీ ఆరెస్సెస్ ఎన్డీఏ శక్తులను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సంధ్యారాణి, పీడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. గణేష్ నాయకులు కల్పన, విటల్, లింగం, మోహన్, లలిత, అమూల్య, మౌనిక, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్‌కు మద్దతుగా నసురుల్లాబాద్ మండలం

## పలు గ్రామాలలో బిజెపి నాయకుల ముమ్మర ప్రచారం...



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడబీ

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం మిర్జాపూర్ గ్రామంలో బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ కి మద్దతుగా బాన్సువాడ నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్ గార్గే ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కలిపి ఉపాధి హామీ పథకం, ఎంపీ లార్డ్స్ తో కలిపి గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి 26.79 కోట్లతో అభివృద్ధిని జరిపిన ఘనత మోడీ , బీవీ పాటిల్ దని అన్నారు. అదేవిధంగా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో 1230 మంది దివ్యాంగులను గుర్తించి, 81 లక్షల విలువైన సహాయ ఉపకరణాలు పంపిణీ చేశారని గుర్తు చేశారు. మూడవసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పరచుకొని ఎంపీగా బీబీ పాటిల్ ని ఎన్నుకుంటే జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అర్సపల్లి సాయి రెడ్డి, దావుగారి డాకయ్య, ముత్యాల సాయిబాబా, రాజాసింగ్, శక్తి కేంద్రం ఇంచార్జ్ కొమ్ము ధనుంజయ్, నాంపల్లి శ్యామ్, బూత్ అధ్యక్షులు బామిని సంతోష్, పురం సుధాకర్, రాములు, వినీత్, నవీన్, శ్రీకాంత్, దండు శ్రీకాంత్, మహేందర్, లక్ష్మణ్ తోపాటు తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో సర్టిఫికెట్ల పరిశీలన



టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా

పోచంపాడు బాలికల మరియు బాలుర ఐదవ తరగతి ప్రవేశం కొరకై పాఠశాలల సర్టిఫికెట్లు పరిశీలించినట్లుగ ప్రధానోపాధ్యాయులు తార సింగ్. బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ విద్యార్థుల మెరిట్ ఆధారంగా సర్టిఫికెట్ పరిశీలించారు ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు దేవేందర్ గౌడ్ షీలా కే రవీందర్ సాయన్న మరియు సిబ్బంది పాల్గొన్నారు

# ఇందూరు గడ్డ నరేంద్ర మోడీ అడ్డా అని ప్రజలు నిరూపించారు

## దేశ రక్షణకు మోడీ అవసరమని విశ్వసిస్తున్నారు

## హామీలు అమలు చేయని కాంగ్రెస్, పదేళ్ల వరకు కోలుకోని విధంగా టిఆర్ఎస్ లకు భవిష్యత్తు చెల్లింది

## ఇక రాబోయేది భారతీయ జనతా పార్టీ భవిష్యత్తు

## ఇందూరు విశాల జనసభ విజయోత్సవ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారతీయ జనతా పార్టీ ఇందూరు జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందూరు విశాల జనసభకు 45 డిగ్రీల మండుటెండలో ప్రజలు హాజరు కావడం అంటే మోడీ పట్ల ఉన్న అభిమానం ఆయన నాయకత్వాన్ని కోరుకుంటూ ఇందూరు గడ్డ నరేంద్ర మోడీ అడ్డా అని ప్రజలు నిరూపించారని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కుమార్ కులచారి అన్నారు. తాజాగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈ సభ విజయవంతం అయిన సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విజయోత్సవ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నరేంద్ర మోడీ సభకు జనాలు అధిక సంఖ్యలో హాజరయ్యారని అదేవిధంగా హోం శాఖ మంత్రి అమిత్ షా హాజరైన ఈ సభలో వేసవి ఉష్ణోగ్రతను సైతం లెక్కచేయకుండా ఓపికగా కూర్చున్న జనాలకు, అందుకు సహకరించిన నాయకులు కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే దేశం సుభిక్షంగా ఉండాలంటే రైతాంగానికి, భారత సైనిక దళానికి, ప్రజలకు మోడీ నాయకత్వం అవసరమని ప్రజలు విశ్వసిస్తున్నట్లు ఆయన తెలిపారు. అందుకే మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావాలని అందుకు నిదర్శనం ఈ ప్రజలు హాజరుకావడమేనని ఆయన అన్నారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతం సబ్ కే సాత్.. సబ్కా వికాస్ అనే నినాదంతో విజయవంతంగా పార్టీ ముందుకెళ్తుందన్నారు. అయితే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 బూటకపు హామీలు అమలు చేయలేక, మరో పదేళ్లలో పాటు తెలంగాణ రాష్ట్రం కోలుకోలేని పరిస్థితిలో నెట్టేసిన భారత రాష్ట్ర సమితి పార్టీ ఈ రెండు పార్టీలకు భవిష్యత్తు లేదన్నారు. ఇక రాబోయేది భారతీయ జనతా పార్టీ భవిష్యత్తెనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే నాయకుడు ధర్మపురి అరవింద్ అని తెలుపుతూ ఈ విశాల జనసభ కు హాజరైన జనాలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ విజయం కోసం రెట్టింపు ఉత్సాహంతో పనిచేసే అవకాశాన్ని కల్పించిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అంతట భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పటిష్టంగా పనిచేస్తున్నారు అన్నారు. ఎంపీగా అరవింద్ ను రెండవసారి గెలిపించుకోవడంతోపాటు మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీని నిలబెట్టేందుకు ఈనెల 13న జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తు ఉన్నా బటన్ నొక్కాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, కార్పొరేటర్ - మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి, విజయ్, రాగి నారాయణ యాదవ్, పద్మారెడ్డి, రోషన్ లాల్ బోర, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందుర్ నూతన కార్యవర్గం ఏర్పాటు

## అధ్యక్ష కార్యదర్శులుగా లింబాద్రి, రవీంద్రనాథ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ నూతన కార్యవర్గ ఎన్నికలు నిజామాబాదు నగరంలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగాయి. అధ్యక్షుడిగా అబ్బాయి లింబాద్రి, కార్యదర్శిగా చెన్న రవింద్రనాథ్ గుప్త, కోశాధికారిగా పెట్టిగాడి రాఘవేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పోలాస సత్యనారాయణ, మచ్చ రవీందర్, సిలివేరి గణేష్, సంయుక్త కార్యదర్శులుగా షేక్ ఖాదర్ బాషా, జమాల్పూర్ రాజశేఖర్, పీఆర్వోగా గంగాదాస్, లయన్ టేమర్ గా దాసరి రాఘవేందర్, టెయిల్ ట్విస్టర్ గా సబ్బని శ్రీనివాస్ ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి పి. లక్ష్మినారాయణ చెప్పారు. సర్వీస్ కమిటీ చైర్ పర్సన్ గా బి. గురుప్రసాద్, మెంబర్షిప్ కమిటీ చైర్ పర్సన్ గా లక్ష్మినారాయణ ఎన్నికయ్యారని వివరించారు. డైరెక్టర్లుగా బంటు రాజయ్య,రావి నేతాజి,డి. యాదగిరి, టి. సత్యనారాయణ, జి. రామక్రిష్ణ రెడ్డి, డాక్టర్ డిఎల్ ఎన్. స్వామి, డాక్టర్ పి. కృష్ణమూర్తి, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ అంకం గణేష్,కరిపె రవీందర్, గర్దాస్ శంకర్, రమేష్ బాబు ఇరుమల శివలింగం ఎన్నికయ్యారని లక్ష్మినారాయణ వివరించారు. ఈ కార్యవర్గం సంవత్సర కాలం పాటు కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

# జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

## అధ్యక్ష కార్యదర్శులుగా లింగయ్య, గంగాధర్ రెడ్డి





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. రిటర్నింగ్ ఆఫీసర్ బొబ్బిలి చిన్నారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికలకు జిల్లా యువజన క్రీడల అధికారి జే. ముత్తన్న, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ నుంచి కె. ఎల్లయ్య ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు.ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ అందరి అంగీకారం మేరకు జిల్లా సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. అంతకుముందు జరిగిన నామినేషన్ల ప్రక్రియలో పోటీ ఎవరు లేకపోవడంతో ఒక్కో పదవి కోసం ఒక్కొక్కరే నామినేషన్ వేయగా ఎన్నికల అధికారులు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ప్రకటించారు. ఇందులో అధ్యక్షుడిగా ఆమ్ద్యాల లింగయ్య (నిజామాబాద్ సౌత్),ఉపాధ్యక్షుడిగా ఎం.వి.సుబ్బారావు (నందిపేట్),జి.శావణ్ రెడ్డి (ఆర్మూర్),బి.నర్సయ్య(నిజామాబాద్ నార్త్),ఎస్కే హైదర్ (నిజామాబాద్ రూరల్),సిహెచ్ గంగారెడ్డి ( నిజామాబాద్ రూరల్), ప్రధాన కార్యదర్శిగా కే. గంగాధర్ రెడ్డి (ముప్కాల్), సంయుక్త కార్యదర్శిలుగా జైడి రాజేశ్వర్ (ముప్కాల్), ఎస్. శ్రీనివాస్ (వేల్పూర్), ఎం. ప్రశాంత్ (మాక్లూరు), ఎం. రాజేందర్ (ఆర్మూర్), వి. అనురాధ (నిజామాబాద్ నార్త్), కోశాధికారిగా జి. సురేందర్ (నిజామాబాద్ సౌత్), కార్యవర్గ సభ్యులుగా కే. గంగాధర్ (కమ్మర్పల్లి),కే.హరిచరణ్ (మోస్ర),ఎం.వినోద్ నాయక్ (సిరికొండ), కె. గంగారెడ్డి (నందిపేట్), బి.సంతోష్ (కోటగిరి), కే. శంకర్ (వర్ని), రాజు (రెంజల్) పి. జ్యోతి (రుద్రూర్), ఎన్. శ్రీనివాస్ (మెండోరా), రమేష్ (ధర్పల్లి) వీరంతా నూతన కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యవర్గం 2024 నుంచి 2028 వరకు నాలుగు నుంచి 2028 వరకు నాలుగు సంవత్సరాల పదవి కాల కార్యవర్గంలో కొనసాగుతారని ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ వెల్లడించారు.

# నియోజకవర్గంలో పలు శుభకార్యాలకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన

## బారాస పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి.....



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఎస్ ఎం బి గార్డెన్ లో నసురుల్లాబాద్ మండలం నమ్లి గ్రామ మాజీ సర్పంచ్ బొబ్బిలి గంగారాం మనుమరాలు నైస్మిక, మనుమడు వర్షిత్ ల నూతన వస్త్రధారణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.పోతంగల్ మండల కేంద్రం కుసుమాకర్ రెడ్డి కుమార్తె రితిక నూతన వస్త్రధారణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ శుభకార్యాలలో నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు పోచారం భాస్కర్ రెడ్డి వెంట ఉన్నారు.

# ప్రమాదవశత్తు చెరువులో పడి యువకుని మృతి

టైమ్ ఆఫ్ వార్త బి మాక్లూర్.



ప్రమాదశత్తు యువకుడు చెరువులో పడి మృతి చెందిన సంఘటన, మాక్లూర్ మండలంలోనీ బోర్గం మొసలికుంట్ల చెరువులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం ఆదివారం, నిజమాబాద్ నగరంలోని నందేవ్ వాడలో గల సంజీవయ్య కాలోనికి చెందిన హానుమంతే విశాల్ బాబూ, (24 సంవత్సరాలు) . బంటు, శక్తి,లు ముగ్గురు కలసి బొర్గం దగ్గర ఉన్న చెరువు దగ్గర మద్యం సేవించారు. అనంతరం చెరువులో కాళ్లు చేతులు కడుకునే క్రమంలో విశాల్ బాబు,ప్రమాదవశాత్తు కాలు జారీ చెరువులో పడిపోయాడు చెరువులో తడిని కపాడటానికి బంటు శక్తి,ఆర్మూర్ నరేష్ లు దిగారు.వాళ్ళు కూడా మునిగిపోయే క్రమంలో బంటు శక్తి,ఆర్మూర్ నరేష్ లను స్థానికులు చూసి ఇద్దరినీ బయటకి తీశారు.విశాల్ బాబు అప్పటికే నీటిలో మునిగి, ఆచూకీ లభ్యం కాలేదు.సోమవారం ఉదయం పోలీసులు సమాచారం మేరకు గజ ఈతగాల్లను దించి గాలించగా, మృతదేహం లభ్యం కావటంతో,విశాల్ బాబు తండ్రి ఫిర్యాదు మేరకు, పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించినట్లు పోలీసులు తెలిపారు .

# చిక్కుల్లో కేజ్రీవాల్

**న్యూఢిల్లీ:** నిషిద్ధ ఉగ్రవాద సంస్థ సిక్స్ ఫర్ జస్టిస్ నుంచి రాజకీయ నిధులు స్వీకరించారన్న ఆరోపణలకు సంబంధించి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై ఎన్ఎఐ దర్యాప్తునకు లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా సిఫార్సు చేసినట్లు రాజ్ ని వాస్ వర్గాలు సోమవారం వెల్లడించాయి. కాగా..బిజెపి ప్రోద్బలంతో కేజ్రీవాల్ పై మరో కుట్రకు లెఫ్టినెంట్ గవర్నర్ తెరతీశారనిఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది. జైలులో ఉన్న దేవేంద్ర పాల్ భుల్లార్‌ను విడుదల చేసేందుకు విదేశాలలో ఉన్న సిక్కు ఉగ్రవాద ఖలిస్తానీ గ్రూపులు కేజ్రీవాల్ నాయకత్వంలోని ఆప్‌కు 16 మిలియన్ డాలర్ల నిధులు అందచేసినట్లు సక్సేనాకు ఫిర్యాదు అందిందని కేంద్ర హోం కార్యదర్శికి రాసిన లేఖలో ఎల్‌జి సచివాలయం తెలిపింది. ఢిల్లీలో 1993లో 9 మంది ప్రాణాలు తీసిన ఒక బాంబు పేలుడు కేసులో దోషిగా తేనలి భుల్లార్ అమృత్‌సర్ సెంట్రల్ జైలులో శిక్షను అనుభవిస్తున్నాడు.

# కొల్లూరు ,నాగారం, గ్రామాలలో బిజెపి నాయకుల పార్లమెంట్ ఎన్నికల ప్రచారం..



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడబీ

బాన్సువాడ మండలంలోని నాగారం కొల్లూరు గ్రామాలలో ఉపాధి హామీ కూలీలతో బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ కి మద్దతుగా ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గార్గే సోమవారం స్థానిక బిజెపి నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అర్సపల్లి సాయి రెడ్డి, డాకయ్య , ముత్యాల సాయి బాబా, చీకట్లో రాజు , నాంపల్లి శ్యామ్, రమేష్, తోపాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
07-05-2024


# వంటింట్లో ధరల మంట

**బగ్గు మట్టున్నా నిత్యవసర వస్తువుల ధరలులి**

**మధ్యతరగతి పేద వారికే కష్టాలు నెలవారి**

**బడ్జెట్ పై తీవ్ర ప్రభావం**

**ఎంతోమంది రాజకీయ నాయకులు మారిన**

**మా తలరాతలు మారవా**

టైమ్స్ ఆఫ్ వార్త – సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి నియోజకవర్గం లోని పలు మండలాల ప్రజలు నిత్యవసరాల ధరలకు రెక్కలు వచ్చాయి బియ్యం పప్పులు అల్లం వెల్లుల్లి కోడిగుడ్లు వంటి నిత్యవసర ధరలు చూసి సామాన్య మధ్యతరగతి ప్రజలు అదలి పోతున్నారు. ముఖ్యంగా సన్నబియ్యం ధరలు విపరీతంగా పెరగడం ఆందోళన కలిగిస్తుంది, ఏడాది క్రితం తో పోలిస్తే వంటింటి సరుకుల ధరలు ఘనంగా పెరిగాయి ఫలితంగా ప్రతి ఇంట నెలవారి బడ్జెట్ పై తీవ్ర ప్రభావం పడుతుండడంతో పేద మధ్య తరగతి బీద కుటుంబాలకు చాలా ఇబ్బందులు అవుతున్నాయని రోజురోజుకు ధరలు పెరగడంతో విపరీతమైన భారం పేద ప్రజలపై పడుతుందన్నారు, తక్షణమే నిత్యవసర వస్తువుల ధరలు తగ్గేయాలని సన్నబియానికి ధర కంట్రోల్ చేసి ప్రభుత్వం ఆదుకోవాలని పేద మధ్య తరగతి కుటుంబాలు కోరుతున్నాయి, పెరిగిన సన్న బియ్యం ధరలు ఏడాది వ్యవధిలోనే సన్నబియ్యం క్వింటాకు 1200 శుభాలు పాత బియ్యం వేయి రూపాయలు చొప్పున పెరిగా ప్రతి ఒక్కరు సన్నబియ్యం వినియోగం పెరగడంతో ధరలు బాగా పెరిగాయి సీజన్ ఆరంభంలోనే కొత్త బియ్యం దర కింటాకు 3800 పలికితే ఇంకో రెండు నెలల్లో గడిస్తే మరింత పెరిగే అవకాశం లేకపోలేదు ప్రస్తుతం మార్కెట్లో సన్న బియ్యం కొత్తవి క్వింటాకు 48 పాతవి 5600 పరుగుతుంది గతంలో కంటే సన్నధాన్యం తెగులతో నష్టం జరుగుతున్నప్పటికీ దిగుబడి సరిగా రాకపోవడంతో బియ్యం ధరలు పెరిగిపోతున్నాయి రైతులకు మాత్రం పెట్టుబడి పెరుగుతున్నది రోజురోజుకు ఇక కనికరించని కందిపప్పు ప్రతి ఇంట్లో నిత్యం ఉపయోగిస్తుంటారు పప్పు లేకుంటే చాలామందికి ముద్ద దిగదు అయితే కందిపప్పు మార్కెట్లో కుతకుత ఉడుకుతుంది గత ఏడాది జనవరిలో కిలో 110 రూపాయలు ఉంటే ఈరోజు 150 చేరింది. ప్రస్తుతం కిలో కందిపప్పు 170 రూపాయలు ఉంది. ఇలా పెరగడానికి కారణం ఏందంటే మన రాష్ట్రంలో పప్పు దినుసుల పంట పడిపోవడంతో ఇతర రాష్ట్రాల తప్పును దిగుమతి చేసుకోవడంతో ధరలు విపరీతంగా పెరిగిపోయాయి కొన్ని రోజుల క్రితమే 150 రూపాయలు నాకు కేజీ కందిపప్పు ఈరోజు 200 పెరిగిపోవడం తో సామాన్య మానవునికి ఎక్కువ భారం మోపడం వారు అప్పుల పాలు కావడం ప్రతిరోజు కూలికి పోయినప్పటికీ కూడా వారి ఇంటికి సరుకులు కొనుక్కొని వెళ్లడమే తప్ప వారి జీవితంలో వెనక వేయడం డబ్బు పొదుపు చేయడం డబ్బు కూడా పెట్టడం తెలియదు అంటున్నారు. ఇలా రోజురోజుకు ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో సామాన్య మానవుడు మధ్యతరగతి కుటుంబాలు అప్పుల పాలు తో వీధిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తక్షణమే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ధరలు నిత్యవసర వస్తువులు తగ్గించాలని వేడుకుంటున్న పలు మండలాల ప్రజలు,( పభుత్వాలు ధరల నిత్యవసర వస్తువులు తగ్గించాలని వేడుకుంటున్న పలు మండలాల ప్రజలు,

## పదవ తరగతిలో 10 జీపీఏ మార్కులు సాధించిన విద్యార్థిని అంబిలి పూర్ శతాక్షి కి ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని పిఎస్ఆర్ బీడీ వర్కర్స్ కాలనీలో నివాసం ఉంటున్న అంబిలిపూర్ ఆటో గంగాధర్ కూతురు అంబిలిపూర్ శతాక్షి బాన్సువాడ గ్రామీణ మండలం కొత్త బాద్ ఆదర్శ పాఠశాలలో పదో తరగతిలో 10 జీపీఏ పాయింట్లు సంపాదించిన శుభ సందర్భంగా బీడీ కాలనీలోని బాలల గణేష్ మండలి నిర్వాహకులు పూలమాల, జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో బాగా చదువుకొని మరిన్ని మంచి మార్కులు, ర్యాంకులు, సాధించి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, గ్రామానికి, బోధించిన ఉపాధ్యాయులకు, మంచి పేరు ప్రాఖ్యాతలు తెచ్చి పెట్టాలని ఆకాంక్షించారు. నిరుపేద కుటుంబంలో పుట్టి, ప్రభుత్వ పాఠశాలలో చదివి, ఉత్తమ మార్కులు సాధించడం ఎంతో గర్వంగా ఉందని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఉన్నత స్థాయి చదువులకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా వ్యక్తం చేశారు. ఆమెతో పాటు 9.7 జిపిఏ పాయింట్లు సాధించిన కాలనీవాసి కె. సాయి సృజన ను సైతం పూలమాల, జ్ఞాపికా, శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎస్ఆర్ బీడీ వర్కర్స్ కాలనీ బాలల గణేష్ మండలి నిర్వాహకులు, కాలనీవాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు,పాల్గొన్నారు.

## బీర్కూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల పార్లమెంట్ ఎన్నికల ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కార్ కి భారీ మెజారిటీ తో గెలిపిచాలని బీర్కూర్ కాంగ్రెస్ నాయకులు చందు ఇంటి ఇంటికి తిరుగుతూ...కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వస్తే ప్రజలకు ఉపయోగపడే పథకాలను తీసుకువస్తుందని ..అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఆగష్టు 15 వరకు రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని .. సురేష్ శెట్కార్ ని భారీ మెజార్టీ తో గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది. ఈప్రచార కార్యక్రమంలో యమ చిన్న రాములు, సుజిత్ పటేల్, క్యాకప్ప, బండ సాయిలు , రఫీ, అప్సర్, శంకర్, తదితరులు, ఉన్నారు.

## బీర్కూరు మండల కేంద్రంలో బారాస ముఖ్య నాయకుల, కార్యకర్తల, సమావేశం....



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండలం లోని వీరపూర్ దుబ్బ లో సోమవారం బారాస ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసిన మండల ఎంపిపి తిలకేశ్వరి రఘు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఈ నెల 13 వ తారీఖున జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయిన గాలి అనిల్ కుమార్ ని మన బాన్సువాడ నియోజకవర్గ నుండి భారీ మెజారిటీ తో గెలిపించాలని కార్యకర్తలను దిశానిర్ధేశం చేశారు. మన మాజీ మంత్రి వర్యులు, మాజీ సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి నాయకత్వాన్ని బలపర్చలని ఎంపిపి కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ సందీప్ పటేల్ , పట్టణ అధ్యక్షులు దుంపల రాజు , సీనియర్ నాయకులు ఆవారి గంగారాం , ప్రధాన కార్యదర్శి కోరిమే రఘు , వీరాపూర్ దుబ్బ అశోక్ , తోపాటు బారాస ముఖ్య కార్యకర్తలు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఆరవ వార్డులో కాంగ్రెస్ నాయకుల పార్లమెంట్ ఎన్నికల ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డు సంగమేశ్వర్ కాలనీలో సోమవారం జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్ కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ముంబార ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ కరపత్రాలు పంచుతూ, ఈనెల 13 నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షట్కర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు షేక్ సలీం, మాసాని చంద్రశేఖర్ రెడ్డి, తోపాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు అభిలాష్, వెంకట్ రెడ్డి, మన్సూర్, నందకిషోర్ సింగ్ తో పాటు తదితర నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పాలకుల దోపిడితోనే పేదరికం,నిరుద్యోగం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు బూర్జువ పాలకుల తప్పుడు విధానాలు, దోపిడే కారణమని 120 సంవత్సరాల క్రితం కారల్ మార్క్స్ ప్రపంచానికి చాటాడని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి తెలిపారు. కారల్ మార్క్స్ 203వ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని సోమగూడెం మైదానంలో వాకర్స్, క్రీడాకారుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్క్స్ చిత్రపటానికి పుష్పాంజలితో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సంకె రవి మాట్లాడుతూ, పాలకుల దోపిడి కొనసాగినన్ని రోజులు పేదరికం, నిరుద్యోగం, ప్రభుత్వ సంపదల లూటి, ప్రశ్నించే వారిని బెదిరించడం, నిర్బంధించడం, మత ఘర్షణలు రేకెత్తించడం, ఒక దేశం మరొక దేశం పై దాడి చేయడం, మనుషులను చంపడం ఇటువంటివి కొనసాగుతాయని మార్క్స్ తెలపాడన్నారు. ఈ విధానాలను కష్టజీవులు పోరాటాలతో తిప్పికొడుతూ, దోపిడీ లేని రాజ్యాన్ని సాధించుకోవడమే, అన్ని సమస్యల పరిష్కారానికి మార్గమని ఆయన ప్రపంచానికి చాటాడని తెలిపారు. మార్క్స్ పిలుపును అందుకున్న కార్మికులు, పేదలు లెనిన్ నాయకత్వంలో రష్యా లో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని సాధించుకోవడం జరిగిందని, అనంతరం చైనా, క్యూబా, వియత్నం లాంటి దేశాల్లో ప్రజలు పోరాటాలు చేసి, కమ్యూనిస్టు రాజ్యాలను నెలకొల్పాలరని వివరించారు. నేడు దేశంలో, కేంద్రంలో పాలకుల దోపిడి విధానాలు త్రిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బైర్నేని సిద్దయ్య, మద్దెల బానేష్, బోగే పోశం, అజ్మీరా శ్రీనివాస్, ఎస్ శ్రీనివాస్, ప్రభుదాస్, కిరణ్, రమేష్, ఎం అంజయ్య, రాంచందర్, వాకర్లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని బిజెపి రద్దుచేసే కుట్ర



**కవితకు జరిగిన గుణపాటమే అరవింద్ కు తప్పదు**

**ప్రజలకు ఉపయోగపడే హామీలు ఇస్తారేమో అనుకుంటే అమిత్ షా మళ్లీ పాత అబద్ధాలే చెప్పారు**

**బీడీ కార్మికులకు ప్రత్యేక దవఖాన ఏర్పాటు చేస్తామన్న హామీ పాతదే**

**షుగర్ ఫ్యాక్టరీ తెరిపించడంలో కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు ఒప్పించలేకపోయారు..?**

**60 ఫ్యాక్టరీలు మోడీ ప్రభుత్వ ఆధీనంలో ఉండగా బోధన్ ఫ్యాక్టరీ ఎందుకు తీసుకోలేదు..?**

**ఆర్ఎస్ఎస్, హిందూ భావాలు ఉన్న అరవింద్ బీసీలకు క్షమాపణ చెప్పాలి**

**8న జరిగే సీఎం రేవంత్ రెడ్డి కార్నర్ మీటింగ్ లను విజయవంతం చేయాలి**

**విలేకరుల సమావేశంలో మాజీ ప్రభుత్వ విప్, రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ చైర్మన్ ఈరవత్రి అనిల్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

పేద ప్రజల కోసం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని భారతీయ జనతా పార్టీ దానిని రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందని మాజీ ప్రభుత్వ విప్, రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ చైర్మన్ ఆరోపించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ భవన్ లో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఈరవత్రి అనిల్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సభలో ప్రజలకు ఉపయోగ పడే హామీలు ఇస్తారనుకుంటే అలా ఇవ్వకుండా పాత అబద్దలానే మళ్ళీ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి 5 సంవత్సరాల క్రితం ఇచ్చిన మాట పసుపు బోర్డు తెస్తానన్న సంగతి ఏమైందనీ ఆయన ప్రశ్నించారు. మోడీ చెప్పిన పసుపు బోర్డుకు జీవో ఎక్కడ..? విధివిధానాలు ఎక్కడ..? అని నిలదీశారు. ఇది ప్రజలను ధగ చేయడమే అని, అరవింద్ దీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. లేనిపక్షంలో గతంలో కవితకు నిజామాబాద్ రైతులు గుణపాఠం చెప్పిన విధంగా రైతుల నుంచి అబద్దాల అరవీంద్ కు ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్తారన్నారు. నిజామాబాద్ జిల్లా రైతులు అత్మభినం కలవారనీ, అహంకారం గల అరవింద్ ను ఓడించి తీరుతారనీ ఆయన గుర్తు చేశారు. ఇదిలా ఉండగా బీడీ కార్మికుల కొరకు ప్రత్యేక హాస్పిటల్ ఏర్పాటు చేస్తామని గత ఎన్నికల్లో చెప్పి ఏర్పాటు చేయకుండా అమిత్ షా మళ్ళీ అదే అబద్ధం ఆడుతున్నారన్నారు. ఇకపోతే షుగర్ ఫ్యాక్టరీ గురించి బిజెపి నాయకులు ఒక్కొక్కరు ఒక్కో మాట మాట్లాడుతున్నారనీ, అర్థం పర్థం లేకుండా మాట్లాడుతున్న సందర్భాలను ఆయన గుర్తు చేశారు. అరవింద్ 5సంవత్సరాలగా ఎంపీ వుండి ఏం చేశారు ప్రజలకు చెప్పాలన్నారు. షుగర్ ఫ్యాక్టరీ విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి 5 సంవత్సరాలుగా ఎందుకు షుగర్ ఫ్యాక్టరీ ఓపెన్ చేయించలేదన్నారు. అమిత్ షా మాట్లాడుతూ పక్కన మహరాష్ట్రలో వున్న కోపరేటివ్ సొసైటీ ద్వారా ఫ్యాక్టరీ నడిపిస్తమంటున్నారు కానీ రైతులు అడిగేది ప్రభుత్వమే ఫాక్టరీని నడిపించాలని కోరుతున్నారనీ ఆయన గుర్తు చేస్తూ... తద్వారా కార్మికులకు స్థిరమైన ఉద్యోగం ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన మాటకు కట్టుబడి షుగర్ ఫ్యాక్టరీ ఓపెన్ చేయిస్తున్నమని దానికి సంబంధించిన విధివిధానాలు రూపొందిస్తు బ్యాంకుల్లో బకాయిలు చ్చెల్లించడం జరిగిందన్నారు. అదేవిధంగా దేశంలో 60 ఫ్యాక్టరీలను మోడీ ప్రభుత్వం అధీనం చేస్కొని నడిపిస్తోందని అరవింద్ మాట్లాడుతున్నాడనీ మరి బోధన్ ఫ్యాక్టరీ ఎందుకు అధీనంలోకి తీసుకోలేదనీ ఆయన ప్రశ్నిస్తూ ఇది అరవింద్ చేతకానితనానికి నిదర్శం అని ఆరోపించారు. అంతేకాకుండా బిజెపి మళ్ళీ అధికారంలోకి వచ్చి రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు తీసేసే కుట్ర చేస్తుందన్నారు. బీహార్ ఎన్నికల్లో ఆర్ఎస్ఎస్ వ్యక్తి భాగవంత్ రిజర్వేషన్ తీసెయ్యాలని చెప్తే బిజెపి దానికి మద్దతు పలకడం ద్వారా ప్రజలు తిరబడి బిజెపికి బుద్ధి చెప్పినారన్నారు. ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులు కుల గణన చేయకుండా అడ్డుపడుతున్నారని దానిని కోర్టు వ్యతిరేకించిందని ఆయన అన్నారు. వాస్తవానికి ఆర్ఎస్ఎస్ రిజర్వేషన్లకు వ్యతిరేకమని ఈ విషయంలో అరవింద్ బీసీలకు క్షమాపణ చెప్పాలన్నారు. బిజెపి నాయకులు అడుగడుగునా రిజర్వేషన్లు తీసేసె కుట్ర చేస్తుందని ఆయన అన్నారు. కులగణన చేపట్టి ప్రతి వర్గానికి న్యాయం చేయాలని రాహుల్ గాంధీ తెలిపారన్నారు. బిసి లకు రిజర్వేషన్ పెంచాలని రాహుల్ గాంధీ గారు డిమాండ్ చేశారు. కులగనన గురించి ఎందుకు అరవింద్, అమిత్ షా, బిజెపి నాయకులు ఎందుకు మాట్లడుటలేదనీ ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ అధీనంలో 30 లక్షల ఖాళీ ఉద్యోగాలు వుంటే పది సంవత్సరాలలో భర్తీ చేయలేదన్నారు. అగ్ని వీర్ అనేది కేవలం బిజెపి కుట్ర పూరిత పథకం అని, ఆర్మీ ని కూడా కాంట్రాక్టు బేసిక్ చేయడమే బిజెపి ఆలోచన అన్నారు. దేశాన్ని మొత్తం ప్రైవేట్ వ్యక్తులకు అమ్మడమె బిజెపి ఆలోచన అన్నారు. అంబేద్కర్ పేద ప్రజల కోసం రాజ్యాంగం రాశారు కానీ బిజెపి దానిని రద్దు చేసే కుట్ర చేస్తుందనీ ఆరోపించారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ అధికారంలో రాగానే కుల గణన చేపట్టి అందరికీ సమాన న్యాయం చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. అందుకే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వ్యక్తి జీవన్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. రైతులకు, మహిళకు, పేదలకు అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 8న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్మూర్ వస్తున్నారనీ అక్కడ భారీ ర్యాలీలు, కార్నర్ మీటింగులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్నర్ మీటింగ్లకు నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలపనిచ్చారు. ఈ కార్యక్రమంలో రత్నాకర్, జావేద్ అక్రమ్, నరాల రత్నాకర్, రామ్ బూపాల్, ఈస, బాల్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్, వేల్పూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సారెడ్డి, అయ్యూబ్, ఏజాజ్, కైసర్, కేశ మహేష్, నవాజ్, సాబేర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
07-05-2024



# కార్మిక గొంతుకగా సమస్యల పరిష్కారాన్ని కృషి

**ప్రజా సేవకుడిగా సేవ చేసేందుకే రాజకీయాల్లోకి**

**నిరంతరంగా ప్రజా, కార్మిక సేవలో కాకా కుటుంబం**

**సింగరేణి కార్మికుల సమస్యలు పట్టని బిజెపి, బీఆర్ఎస్ లు**

**కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ**





టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:
జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ గా గెలిస్తే పార్లమెంట్లో కార్మిక గొంతుకగా కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ హామీ ఇచ్చారు. ఎన్నిక ప్రచారంలో భాగంగా సోమవారం సింగరేణి ఏరియాలోని కేకే 5 గని పై తన తండ్రి చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి బి జనక్ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, ఐఎన్టీయూసీ, కాంగ్రెస్ నేతలతో కలిసి ద్వార సమావేశం నిర్వహించి, అనంతరం పట్టణంలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి బి జనప్రసాద్, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ముందుగా గత అసెంబ్లీ ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గెలిచిన అనంతరం సింగరేణిలో 80శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని జిఓ తీసుకు రావడం జరిగిందన్నారు. జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టును విస్తరిస్తే మరో 5 వేల ఉద్యోగాలు కల్పించవచ్చునని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడం జరిగిందని, ఎన్నికల అనంతరం దీనిని అమలు చేస్తామని తెలిపారు. సింగరేణి కార్మికులకు అనుకూలంగా ఐటీ మినహాయింపులపై నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో 2 వేల బోర్ వెల్స్ వేయించడం జరిగిందని, అదేవిధంగా 2 వేల పాఠశాలలకు ఫర్నిచర్ అందించామని వివరించారు. మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ హస్తం గుర్తుకు ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి, జెబిసిసిఐ వేజ్ బోర్డ్ కమిటీ సభ్యుడు, రాష్ట్ర కనీస వేతనాల బోర్డ్ చైర్మన్ బి జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంట్లో గెలుపే లక్ష్యంగా యువకుడు, పారిశ్రామిక వేత్త అయిన గడ్డం వంశీకృష్ణకు కాంగ్రెస్ అధిష్టానం టికెట్ కేటాయించడం జరిగిందని తెలిపారు. అనంతరం పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు కాకా వెంకట స్వామి చేసిన సేవలను గుర్తించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా సింగరేణికి రావాల్సిన 25వేల కోట్ల బకాయిలు ఎందుకు తీసుకు రాలేదన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సైతం ఒక పైసా ఇంక్రిమెంట్ ఇవ్వలేదని ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకులకు ప్రజా సేవ చేయాలని ఆలోచనే లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఎప్పుడు అండగా ఉందని తెలిపారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు కాకా కుటుంబం నిర్వహించదని గుర్తు చేశారు.

## ఎంపీఅభ్యర్థి గాలి అనిల్ కుమార్‌కు మద్దతుగా

**బోర్లం లోజోరుగా ప్రచారం చేపడుతున్న బి ఆర్ ఎస్ నాయకులు....**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:
బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో బాన్స్ వాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి,బాన్స్ వాడ బి ఆర్ ఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ పోచారం భాస్కర్ రెడ్డి ఆదేశాలమేరకు జాహిరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కారు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని బోర్లం గ్రామంలో గడప గడపకు తిరుగుతూడోర్ స్టిక్కర్ లు, పార్టీ కరపత్రాలు పంచుతూ జోరుగా ప్రచారంలో బోర్లం గ్రామ బి ఆర్ యస్ నాయకులు, కార్యకర్తలు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో ఎంపీ లను గెలిపించి తెలంగాణ కు జరిగే అన్యాయలను పార్లమెంట్ లో నిలదీసే అవకాశం కలిపించాలని గ్రామ ప్రజలను బాన్స్ వాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , బోర్లం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోపన్ పల్లి సాయిలు, లు కోరారు. ఈ కార్యక్రమం లో బాన్స్ వాడ మండల్ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ గౌడ్, మండల బి ఆర్ ఎస్ పార్టీ కోశాధికారి మన్నె చిన్న సాయిలు,బోర్లం గ్రామ నాయకులు మన్నె రమేష్ ,మమ్మాయి కాశీరం, నల్లోళ్ల సాయిలు, పూజమ్ జీవన్, జోగోళ్ళ మోహన్, బేగరి కొత్తపల్లి సాయిలు, తో పాటు తదితర బారాస నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## దేశాయిపేట్ గ్రామంలో బారాస నాయకుల పార్లమెంట్ ఎన్నికల ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:
బాన్సువాడ గ్రామీణ మండలం దేశాయి పేట్ గ్రామంలో సోమవారం జహీరాబాద్ పార్లమెంట్ బారాస ఎంపి అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కి మద్దతుగా ఇంటింటికి తిరుగుతూ, కరపత్రాలు పంచుతూ, బారాస ప్రభుత్వంలో చేపట్టిన ప్రభుత్వ ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ ముమ్మర ప్రచారం నిర్వహించిన బారాస నాయకులు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొహరిల్ శ్రవణ్ కుమార్, నాయకులు దేశాయి పేట్ బిచ్కుంద ప్రశాంత్ కుమార్, కటికే సయాబ్, గంట గంగాధర్, షాదుల్ల,సాధక్, బిరు గొండ,జంగం సాయిలు,పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడే అవకాశం ఇవ్వండి

**కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-
పార్లమెంట్లో ప్రజా సమస్యలపై పోరాడే అవకాశం కల్పించాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని ఉపాధి హామీ కూలీలను కలిసి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు కూలీల సమస్యలను దృష్టిలో ఉంచుకొని 2005లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని, అప్పట్లో రోజు కూలి 150 నుండి 200 రూపాయలు వరకు చెల్లిస్తుండగా, ఇప్పటికీ అవే చెల్లిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీని 400 రూపాయలకు పెంచుతామని హామీ ఇచ్చారు. పిల్లల కోసం వారి తల్లిదండ్రులు కష్టపడి పనిచేస్తున్నారని, కానీ చదువుకున్న యువతకు బిఆర్ఎస్ గత పది సంవత్సరాలుగా ఉద్యోగాలు కల్పించలేదని, దీంతో వారు సైతం ఉపాధి హామీ పథకానికి కూలికి రావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం లేకపోతే కష్టం ఎలా ఉంటుందో తెలుసునని, సొంతంగా కంపెనీ పెట్టి 500 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించానన్నారు. పెద్దపల్లి నియోజకవర్గానికి తన తాత కాకా వెంకటస్వామి, తన తండ్రి ఎమ్మెల్యే గడ్డం వివేక్ లు ఎంతో సేవ చేశారని, వారిలా సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. మే 13న జరుగు పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపెల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రజలందరూ తన ఆశీర్వదించి, హస్తం గుర్తుకు ఓటు వేసి,భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోర్లమ్ గ్రామంలో కాంగ్రెస్ నాయకుల పార్లమెంట్ ఎన్నికల ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:
జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కారతరపున బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం బాన్సువాడమండలం బోర్లం గ్రామంలో 214 బూతులో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. మన జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా సురేష్ కుమార్ షట్కార్ నికాంగ్రెస్ పార్టీ చేతుగుర్తుకు ఓటు వేసి భారీ ఎత్తున పెద్ద మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి ఓటరు మహాశయులను ప్రజలనుఅభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి, ఎంపీటీసీ శ్రావణి దేవేందర్ రెడ్డి, మద్దెల్చర్ గంగార , మన్నే బలరాం, టేకుల సాయిలు, మన్నే దత్తు కుమార్, దిల్దార్ ,సాయిరాం శ్రీకాంత్ ,బేగరి సాయిలు , కాంగ్రెస్ కార్యకర్తలునాయకులు,ప్రజాప్రతినిధులు, పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్‌కి మద్దతుగా ప్రచారం నిర్వహించిన నాయకురాలు మొహరిల్ స్వప్న



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:
బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని మూడు నాలుగు వార్డులలో ప్రముఖ వ్యాపారవేత్త ఎస్ ఎస్ షాపింగ్ మాల్ యజమాని కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహ రి ల్ శ్రీనివాసరావు సతీమణి మొహరీల్ స్వప్న జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్ కు మద్దతుగా ముమ్మర ప్రచారం చేపట్టారు. స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచుతూ, మే 13న నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్లో హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సురేష్ షెట్కర్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను అభ్యర్థించారు. ఆమె వెంట స్థానిక కౌన్సిలర్ రుక్మిణి గైక్వాడ్ తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడ మున్సిపల్ 13వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా

**ప్రచారం చేపట్టిన ప్రముఖ వ్యాపారవేత,**

**కాంగ్రెస్ నాయకుడు, మొహరీల్ శ్రీనివాసరావు....**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:
బాన్సువాడ మున్సిపల్ కేంద్రంలోని 13వ వార్డు టీచర్స్ కాలనీలో ప్రముఖ వ్యాపారవేత, ఎస్ఎస్ షాపింగ్ మాల్ యజమాని, కాంగ్రెస్ నాయకుడు, మొహ రిల్ శ్రీనివాసరావు సోమవారం స్థానిక కౌన్సిలర్ బాడీ శ్రీనివాస తో పాటు నాయకులతో కలిసి జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్కు మద్దతుగా ముమ్మర ప్రచారం చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను పంచుతూ అధికారంలో వచ్చిన అనాదికాలంలోనే ఆరు గ్యారెంటీ పథకాలలో ఐదుటిని పకడ్బందీగా అమలు చేసి అభివృద్ధిలో ముందుకు కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. మే 13 నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్లో హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్టి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయుల అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు షేక్ అక్బర్ తోపాటు కాంగ్రెస్ నాయకులు రహీం, అంబర్ సింగ్, కాలనీవాసులు, తదితరులు, పాల్గొన్నారు.

## కొల్లూర్, నాగారం,దుర్గి, గ్రామాలలో ఉపాధి హామీ కూలీల వద్ద

**ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:
బాన్సువాడ నియోజకవర్గం లోని బాన్సువాడ గ్రామీణ మండలం కొల్లూరు, నాగారం, గ్రామాలతో పాటు నసురుల్లాబాద్ మండలం దుర్గి గ్రామంలో సోమవారం ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కొన్ని రోజులలోనే 6 గ్యారంటీ పథకాలలో ఐదు పథకాలను వెంటనే అమలు చేసిన కాంగ్రెస్ పార్టీని మరోసారి ఆశీర్వదించి, అర్థం చేసుకొని, మే 13న నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్లో హస్తం గుర్తుపై ఓటు వేసి జహీరాబాద్ పార్లమెంట్ కు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సురేష్ షెట్కర్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను అభ్యర్థించారు. అనంతరం ఉపాధి హామీ పథకం కూలీలకు పండ్లు, మజ్జిగ, ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. వారి కష్టానికి సరిపడేకూలీలను అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉపాధి హామీ కూలీలు, తదితరులు, ఉన్నారు.

## ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడిగా సకినాల శంకర్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-
ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన సకినాల శంకర్ నియమితులయ్యారు. ఈ మేరకు శంకర్ కు సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి గాండ్ల సంజీవ్, పట్టణ అధ్యక్షుడు నదిపాట రాజ్ కుమార్, సభ్యులు ఎండి జావిద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల మహాసభను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



గోదావరిఖని ఆర్ఆర్ గార్డెన్ లో మంగళవారం నిర్వహించు ఆటో కార్మిక హక్కుల సాధన మహాసభకు ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని ఆటో యూని యన్ నాయకులు కోరారు. సోమవారం పట్టణంలో మహాసభ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ, ఈ సభలో ఆటో కార్మికుల సమస్యలు, వారికి రావాల్సిన హక్కులపై సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలోని ఆటో డ్రైవర్లు, ఓనర్లు మహాసభకు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, ఆటో ఓనర్లు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
07-05-2024



# రైతులపై శ్రద్ధ లేని కాంగ్రెస్ ప్రభుత్వం

**చిల్లర రాజకీయాలు పక్కన పెట్టి**

**ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి**

**బిఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్**

**మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్**

**ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి చిల్లర రాజకీయాలు, కక్ష సాధింపు చర్యలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదని, పండించిన ధాన్యాన్ని కొనలేని ప్రభుత్వం క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఎక్కడి నుండి ఇస్తుందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ప్రశ్నించారు. మండలంలోని సారంగపల్లి గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల నుండి వడ్ల కొనుగోలుకు సంబంధించి వివరాలను, రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని, ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, గత నెల రోజులుగా కొనుగోలు కేంద్రానికి నిత్యం దాన్యం వస్తున్నప్పటికీ గత గడిచిన వారం, పది రోజులుగా ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతులు వాపోతున్నారని అన్నారు. గత యాసంగి సీజన్లో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని



సేకరించి, ఇతర జిల్లాలకు సైతం తరలించి, రైతుల ఖాతాలో నగదు జమ చేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఈ సీజన్లో 1 లక్ష 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు కేంద్రాలకు వచ్చిన కొనుగోలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం, దున్నపోతు మీద వర్షం పడ్డ చందంగా వ్యవహరిస్తుందని, దీంతో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సత్వర చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను కోరారు. రైతుల నోట్లో మట్టి కొట్టే విధంగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ఇప్పటివరకు రైతులకు రైతుబంధు ఇవ్వలేదని, రైతు భరోసాకు దిక్కు లేదని, రుణ మాఫీకి సంబంధించి ఎల్ఐసి తో ఇంతవరకు ఒప్పందం సైతం చేసుకోలేదని ఆరోపించారు.

రాష్ట్రంలో ఇప్పటికే 220 మంది రైతుల ఆత్మహత్య చేసుకుంటే వారి కుటుంబాన్ని ఆదుకోకపోవడం సరికదా కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని, రైతు బంధు అడిగితే కాంగ్రెస్ పార్టీ నేతలు అహంకారంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. రైతులకు సాగునీరు, సాకాలంలో విద్యుత్ అందాక పంటలను ఎండిపోతున్నాయని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజ్ లలో నీటిని వదిలేసి, గోదావరి నదిని ఎండబెట్టడం వల్ల భూగర్భ జలాలు అంతరించిపోయి, గోదావరి నది పరిహారక ప్రాంతం బోర్లలో నీళ్ళని అడుగంటిపోయాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర రాజకీయాలు పక్కన పెట్టి, ఇచ్చిన మాటకు కట్టుబడి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రత్యేక వేగవంతం చేసి, మద్దతు ధరకు అదనంగా క్వింటాలుకు 500 రూపాయల బోనస్ తో వడ్లను సేకరించాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులు గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రైతుల పక్షాన మాట్లాడడానికి, కొట్టడానికి మే 13న జరుగు పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి, అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా మండలాలలో బీ ఆర్ ఎస్ పార్టీకి భారీ షాక్


**లిభారతీయ జనతా పార్టీలోకి భారీ గా చేరికలులి**

**జడ్పిటిసి పంజా విజయ్ కుమార్ గారి సమక్షంలో చేరికలు**

**బిజెపి కండువా కప్పి ఆహ్వానించిన ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు**

**రఘున్న గెలుపును ఆపలేరు అన్న బీజేపీ కార్యకర్తలు...**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి





మెదక్ జిల్లా రామాయంపేట, నిజాంపేట, లోని నార్లపూర్, లక్ష్మాపూర్, కట్రియల్ నుండి మరియు రామాయంపేట మున్సిపాలిటీ లోని యువకులు, మహిళలు, నుండి వార్డు మెంబర్ అముద రాజు, నాయకులు సిద్దరమి రెడ్డి గారు నిజాంపేట్ మెదక్ నియోజకవర్గం ఇంచార్జ్ పంజ. విజయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో 300మంది బి జె పి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు గారి చేతుల మీదుగా మాసాయిపేట పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో బి జె పి పార్టీ లోకి చేరటం జరిగింది. దేశంలో నరేంద్ర మోడీ గారు చేస్తున్న అభివృద్ధి నీ చూసి, సేవా సుపరిపాలన నీతి వంతమైన పరిపాలనతో దేశ ప్రజలకు సేవలు అందిస్తున్నారు. మోదీ దేశం కోసం తీసుకున్న 370 ఆర్టికల్, తలాక్, అయోధ్య వంటి నిర్ణయాలు 10ఏళ్ల పాలన లో దేశ ప్రజలకు అందించిన పథకాలు మరోసారి ప్రధాని మోదీ కావటానికి 400 %పీ% సీట్లు ఇవ్వటానికి దేశం సిద్ధంగా ఉంది. రాష్ట్రం లో కెసిఆర్ కుటుంబం అవినీతి అప్పుల పాలు చేసి తెలంగాణా ప్రజలనుమోసం చేస్తే కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలను మోసం చేసింది. మెదక్ పార్లమెంట్ ప్రజలు బి జె పి పార్టీ నరేంద్ర మోడీ,రఘునందన్ రావు గారి కమలం పువ్వు గుర్తు కి ఓటు వేసి గెలిపించటానికి సిద్దం అయ్యారు. ఈ కార్యక్రమంలో పంజ . విజయ్ కుమార్ గారు మాట్లాడుతూ రఘునందన్ రావు గారి నీ భారీ మెజారిటీతో గెలిపించుకుంటమని ధీమా వ్యక్తం చేశారు. మరిన్నీ బిజెపి లోకి చేరికలు ఉ ంటాయని విజయ్ గారు చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, నవత్ రాజేంద్రప్రసాద్, నల్లాల విజయ్, బిజెపి సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, ఉదయ్ కిరణ్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి కుంటలో పడి బాలుడు మృత్తి



టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతన శెట్టిపల్లి గ్రామ శివారులోని మంజీరా నది నీటి కుంటలో పడి దుర్గేష్ వయసు 16 మృతి చెందాడు.కుటుంబీకుల సమాచారం మేరకు కో డిపల్లి మండలం సదాశివ పల్లి గ్రామానికి చెందిన కుటుంబం మంజీర నీటిగుంటలో స్నానం చేయ డానికి దిగారు ఈ క్రమంలో దుర్గేష్ ప్రమాదవశాత్తు నీటిలో మునిగిఊపిరాడక చని పోయాడు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్నికల సంఘం నియామావళి మీడియా పాటించాలి

**మీడియా ప్రతినిధులకు శిక్షణ శిబిరం**



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు సోమవారం సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ హల్ లో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఎన్నికల సంఘం నియామావళికి లోబడి ఎంసిసీ, ఎంసీఎంసీ (మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ), సోషల్ మీడియా తదితర అంశాలపై అవగాహన/శిక్షణ శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో త్వరలో జరిగే లోక్ సభ ఎన్నికలలో ఎంసిసీ, ఎంసీఎంసీ, పెయిడ్ న్యూస్, సోషల్ మీడియా అంశాలపై మాస్టర్ ట్రైనర్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కూలంకషంగా వివరించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ ఛైర్ పర్సన్ గా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎంసిఎంసీ కమిటీ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ , ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనలకు ప్రి సర్టిఫికేషన్ అయిన తదుపరి మాత్రమే ప్రచురణ, పోస్ట్, ప్రసారం చేయాలని, కేబుల్ చాన్నేళ్లలో, సోషల్ మీడియా లో ప్రసారమయ్యే, పోస్టు చేయబడే అన్ని వార్తలు కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ లో 24 7 ఎంసీఎంసీ పర్యవేక్షిస్తుంది. సోషల్ మీడియాగా పిలువబడే ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, యుట్యూబ్ ల ద్వారా ప్రచారమయ్యే వార్తలను సోషల్ మీడియా పర్యవేక్షణ బృందం నిత్యం పరిశీలిస్తూ ఎంసిసి నిబంధనలు అత్రిక్రమించినచో సంబంధిత వ్యక్తులు,మీడియా పై ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,పోలింగ్కు ఒక రోజు ముందు, పోలింగ్ రోజు ఏదేని అడ్వర్టైజ్మెంట్స్ ఇవ్వాల్సి ఉంటే ఖచ్చితంగా మీడియా సర్టిఫికేషన్ పొందిన తదుపరి ప్రచురించాలని వివరించడం జరిగింది.అనంతరం ఎంసీఎంసి, సోషల్ మీడియాపై మీడియా ప్రతినిధుల సందేహాలను ఎంసీఎంసి, సోషల్ మీడియా బాధ్యులు, మాస్టర్ ట్రైనర్ నివృత్తి చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా మీడియా నోడల్ అధికారి కే రామచంద్ర రాజు, ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## యువత,ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**జిల్లాలో విస్తృతంగా స్విఫ్ ప్రచారం కార్యక్రమాలు**




టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

యువత,ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలి సోమవారం నాడు, మహబూబాబాద్ పట్టణం లోని ధర్మన్నకాలనీలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు స్వీప్ యాక్టివిటీస్, సాంస్కృతిక సారథి కళాకారుల ప్రదర్శనలు, ఇంటి ఇంటి ప్రచార రథాలు స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు, స్విఫ్ నోడల్ అధికారి జనుగు మరియన్న, జిల్లాలో ఉన్న పురపాలక సంఘాలు, గ్రామ పంచాయితీ, కాలేజీలు, రైల్వే స్టేషన్స్, బస్ స్టేషన్లు, పరిధిలలో విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, వార్డులు, గ్రామాలకు,పురపాలక సంఘాలకు ప్రత్యేక అధికారులను నియమించి పకడ్బందీగా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు,జిల్లా ఎన్నికల ప్రచారం స్టార్ క్యాంపైనర్ జబర్దస్త్ రాజమౌళి, స్పెషల్ ప్రకటనలు, వాయిస్ మెసేజ్ లు, ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు, ప్రతీ ఒక్కరితో ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారినీ బి. ప్రేమలత, సాంస్కృతిక సారధి బృందం సభ్యులు మెరుగు రవీందర్, బండ వెంకన్న, ఆశ, కార్యకర్తలు, ఏఎన్ఎం లు, పాల్గొన్నారు

## రక్తదానంలో ఆదర్శంగా నిలుస్తున్న కాచాపూర్ యువకులు

**అత్యవసరంగా రక్తదానం చేసిన ప్రవీణ్**

**జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు**

**భువనగిరి శివకుమార్ ముదాం శ్రీధర్ పటేల్**

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బిక్కనూరు మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన ప్రవీణ్ ,దోమకొండ మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్ అనే రోగికి కిడ్నీ ప్రాబ్లం ఉండి గజ్వేల్ లో ఒంటిమామిడి దగ్గర్లో ఉన్న ఆర్ వి ఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతు అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరం ఉందని బండారు కృష్ణ తెలియజేయ గానే ఎంతో బిజీగా ఉన్నప్పటికీ రక్తదానానికి ముందుకు వచ్చిన కాచాపూర్ యువకుడు రక్త దాతల సేవాసమితి నిర్వాహకులు భువనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ లు అభినందించారు.

## పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ ను గెలిపించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను భారీ మెజారితో గెలిపించాలని మేడి పాపయ్య సారధ్యంలోని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) రాష్ట్ర నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు తుంగపిండి రాజేష్ కుమార్, సంఘం జిల్లా అధ్యక్షుడు కొంకటి రవీందర్ లు కోరారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని ఎస్సీ కాలనీలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పట్టణంలోని లెదర్ పార్క్ ను ప్రారంభించి, సుమారు 25 వేల మంది స్థానిక నిరుద్యోగ యువతీ యువకులకు ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఎమ్మెల్యే హామీ మేరకు మే 13న జరుగు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ హస్తం గుర్తుకు ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శనిగారపు రాజేష్, నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పారపు రమేష్, నాయకులు చిప్పకుర్తి మల్లేష్, వడ్నాల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సంగమేశ్వర్ కాలనీలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్తు' బాన్సువాడ:



బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు, ఏడవ వార్డ్, సంగమేశ్వర్ కాలనీలో బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, 7వ వార్డ్ కౌన్సిలర్ ఉప్పరి గారి సరిత నర్సిగొండల ఆధ్వర్యంలో లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా చేపడుతున్నారు. బారాస పార్టీ సంగమేశ్వర్ కాలనీ ఇన్చార్జ్, రైతుబంధు కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి ప్రత్యేక పర్యవేక్షణలో ఎన్నికల ప్రచారం కొనసాగుతుంది. ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు, సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు రెండు విడుదలగా భారాజా నాయకులు, కార్యకర్తలు, ప్రచారం చేపడుతున్నారు. బారాస వాడు అధ్యక్షులు, కౌన్సిలర్లు, 100 ఓటర్లు ఇన్చార్జిలు, అందరూ కలిసి సామూహికంగా ఇంటింటికి తిరుగుతూ, కరపత్రాలు పంచుతూ, 10 ఏళ్ల బారసా పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఈనెల 13 నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్లో బారాస బలపరిచిన అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయుల అభ్యర్థిస్తున్నారు. మాజీ స్పీకర్, బాన్సువాడ శాసనసభ్యులు, పోచారం శ్రీనివాస్ రెడ్డి చేసిన అభివృద్ధిని గుర్తుంచుకొని, కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బారాస నాయకులు వడ్ల శివ, నాటకారి రాజేష్, ఆటో ఆగమయ్య, ఆటో మౌలా, డాక్టర్ సాయి కుమార్, మంద శంకర్, మంద గొల్ల బాగన్న, వర్ని అంజన్న, డాక్టర్ పాత నగేష్ గుప్తా, రమేష్, కట్టాల సంపత్ గౌడ్, ఎరుకల శివ, పుట్టి సాయిలు, తోపాటు స్థానిక బారాస నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## సోమవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి

**బి. కళావతి భాయి కేసముద్రం మండలం**

**తీగలవేణి పి హెచ్ సి కేసముద్రం పి హెచ్ సిని ఆకస్మికంగా సందర్శించారు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

ఈ సందర్భంగా రికార్డులను, రిపోర్టులను పరిశీలించి ప్రతిరోజు సిబ్బంది అందుబాటులో ఉ ండాలని ఆస్పత్రికి వచ్చిన ప్రజలకు తగిన వైద్యము సలహాలు ఇవ్వాల్సిందిగా ఆదేశించినైనది. అలాగే ఈ వేసవికాలంలో కావలసిన మందులు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచుకోవాల్సిందిగా ఆదేశించారు. కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని108 వాహనం తనిఖీ చేసి అందులో రికార్డులను పరిశీలించి స్టాఫ్ కి తగిన సూచనలు జారీ చేశారు. కార్యక్రమ ము లో తీగలవేనీ వైద్యధికారి డాక్టరు రాంబాబు, కేసముద్రం వైద్యాధి కారి డాక్టరు నంబి కిషోర్, కావేటి మంగమ్మ ఇంచార్జ్ డి పి హెచ్ ఎన్ ఓ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (07-05-24)ff_times of varha main (13-2).qxd 5/7/2024 5:48 AM Page 7



# పార్లమెంట్ ఎన్నికలకు ఆరు రోజుల వ్యవధి

## కాంగ్రెస్ పార్టీ నాయకులు జోరుగా ఇంటింటి ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల కేంద్రంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి దేవాలయంలో ఘనంగా పూజలు తుంగతుర్తి శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం తుంగతుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ గ్రామ శాఖ అధ్యక్షుడు రాంబాబు ఆధ్వర్యంలో ఈనెల 13న పార్లమెంట్ ఎన్నికలకు ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేయాలని గ్రామంలోని ప్రజలను ఇంటింటి కి వెళ్లి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వారు ప్రకటించిన ఆరు సూత్రాలను అమలు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఐదు సూత్రాలను అమలు చేయడం జరిగింది ఒకటి మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యంతో పాటు 500 సబ్సిడీతోఉచిత గ్యాస్ మహిళలకు ఇందిరమ్మ ఇంటిని కూడా 5 లక్షల రూపాయలతో ఇవ్వడం జరుగుతుందన్నారు,ప్రతి పేద కుటుంబానికి 55 ఏళ్లు దాటిన వారికి పింఛన్లు కూడా 2000 రూపాయల నుంచి 4500 రూపాయలను పెంచడం జరిగిందన్నారు. ప్రతి పేదవారికి తెల్ల రేషన్ కార్డు ఉన్న వారందరికీ 10 లక్షల జీవిత బీమా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ కూడా అందివ్వడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకే అన్ని వసతులు కల్పిస్తూ విద్య వైద్య రంగాన్ని మెరుగుపరుస్తూ అధిక నిధులను సమకూర్చి ప్రతి జిల్లాకు ఒకటి వంద పడకల హాస్పిటల్ ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈరోజు పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న కారణంగా కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ పేద ప్రజలకు వసతులు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడానికి నూతన మేనిఫెస్టోను మన ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రంలో పలు జిల్లాలలో రోడ్షోలు మీటింగులు పెట్టి నూతన మేనిఫెస్టోను విడుదల చేయడం జరిగిందన్నారు 70 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో బడుగు బలహీన వర్గాలకే చేయూతనిచ్చామన్నారు పేదవారిని గుర్తించి వారికి ఉచిత విద్యను అందించడం ఉచిత వైద్యాన్ని అందించడం 5 లక్షల రూపాయలతో వారి జాగాలోనే ఇందిరమ్మ గృహాలను ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ మంత్రులు కంకణ బదులుగా ప్రజలకు అండదండగా ఉంటూ రాష్ట్రంలో కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ పరిపాలన రావాలని గ్రామ ప్రజలకు ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ చేసిన కృషిని తెలియపరిచారు,ఈ కార్యక్రమంలో మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ ముత్యాల వెంకన్న, అన్నారం మాజీ సర్పంచ్ మిట్ట గడుపుల అనోక్ , పలువురు వార్డు సభ్యులు కటకం సూరయ్య. మాజీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దీప్లా నాయక్. బొంకూరి జలంధర్. కటకం వెంకటేశ్వర్లు. లింగస్వామి షేక్ ఫారుక్.సంపత్ కటకం.కిష్టయ్య నాగయ్య. ఎన్ఎస్ఈఐ యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో భారీగా బి అర్ ఎస్ నాయకుల చేరికలు

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెప్పట ముత్యం రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు

## నిజాంపేట తాజా ఉపసర్పంచ్ కొమ్మట బాబు 50 మందితో చేరిక



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్

మెదక్ జిల్లా నిజాంపేట మండలంలో గల బి అర్ ఎస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ కొమ్మట బాబు 50 మంది కార్యకర్తలతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెప్పట ముత్తం రెడ్డి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రౌత్ సమక్షంలో కాండూ వాలు కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా కొమ్మాట బాబు మాట్లాడుతూ 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసింది ఏం లేదని టిఆర్ఎస్ పార్టీ ఒక అవినీతి పార్టీ అని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఒక్కొక్క అవినీతి బయటపడుతుందని బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడుతున్న పార్టీ ఒకటే కాంగ్రెస్ పార్టీ అని అందువలనే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తెలిపారు ఈ సందర్భంగా సీనియర్ నాయకులు చెప్పట ముత్యంరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి టిఆర్ఎస్ పార్టీ నుంచి భ్రమరతం పడుతున్నారని పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్క కార్యకర్తను కాంగ్రెస్ కార్యకర్తలను నాయకులను కాంగ్రెస్ పార్టీ కడుపులో పెట్టి చూసుకుంటుందని ఏ ఆపద వచ్చిన కార్యకర్తలకు అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు

# అదనపు ఈవీఎంల రెండవ రాండమైజేషన్ :: జిల్లా కలెక్టర్

## జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

ఎన్నికల సాధారణ పరిశీలకులుసమీర్ మాధవ్ కుర్కోటి రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో రెండవ ఈవీఎం ల రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మెదక్ పార్లమెంట్ స్థానానికి 44 మంది పోటీలో ఉన్నందున( 01) నోటా ఎన్నికల సంఘం కేటాయించిన ఆదనపు ఈవీఎం లకు నియోజక వర్గాల వారీగా మెదక్ నర్సాపూర్ , సిద్దిపేట , సంగారెడ్డి దుబ్బాక , పటాన్ చెరువు, గజ్వేల్ లోని పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు వి.వి.ప్యాట్ల రెండో విడత రాండమైజేషన్ ను ఈ ఎం ఎస్ సాఫ్ట్ వేర్ ను వినియోగిస్తూ ఆన్లైన్ లో జిల్లా ఎన్నికల అధికారి సోమవారం ఎన్నికల , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించడం జరిగింది.రెండవ రాండమైజేషన్ ద్వారా ఎన్నికల నిబంధనల మేరకు ఆయా నియోజకవర్గాలకు కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంసిసి ఉల్లంఘనల పై అప్రమత్తంగా ఉండాలి

## సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి




టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అక్రమ నగదు, మద్యం జప్తు, అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలు,1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులు, సామాజిక మాధ్యమాల్లో గమనించే ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు మొదలగు నివేదికలను ప్రతిరోజు సకాలంలో సమర్పించాలని సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి అన్నారు. సోమవారం మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్నికల సమీకృత ఫిర్యాదులు పర్యవేక్షణ కేంద్రం ను పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సమీకృత జిల్లా ఫిర్యాదుల కేంద్రం లో %+జూం% మానిటరింగ్, 1950 కాల్ సెంటర్, కంట్రోల్ రూం, సి - విజిల్, ఎంసీఎంసి, సోషల్ మీడియా విభాగాల పనితీరును ,ఎన్నికల సమీకృత జిల్లా ఫిర్యాదులను త్వరిత గతిన పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో అధికారంలోకి వచ్చేది త్యాగాల కాంగ్రెస్ సే

## రాష్ట్ర పిసిసి సెక్రెటరీ ఉదయ్ మోహన్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్ పల్లి

కేంద్రంలో అధికారంలోకి వచ్చేది త్యాగాల కాంగ్రెస్ పార్టీ అని రాష్ట్ర పిసిసి సెక్రెటరీ ఉదయ మోహన్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని ఎనిమిదవ వార్డు ఫతేపూర్ లో స్థానిక కౌన్సిలర్ రాములు ఆధ్వర్యంలో మునిసిపల్ అధ్యక్షులు వై ప్రకాష్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్, యాదయ్య గౌడ్ లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మీర్జాగూడ ఇంద్రారెడ్డి నగర్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలని ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి రెండవసారి పార్లమెంటుకు పంపాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు జనార్దన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఐఎన్ టియుసి జనరల్ సెక్రెటరీ షేరి అనంతరెడ్డి, యాదవ రెడ్డి, శ్రీనాథ్ గౌడ్, భోజిరెడ్డి, వెంకటరెడ్డి, జి వెంకట్ రెడ్డి, రమేష్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, సంజీవ, యాదయ్య, గణేష్ రెడ్డి, షర్ఫుద్దీన్, హరికృష్ణ, కాశెట్టి మోహన్, మాజీ ఎంపిటిసి ఎజాస్, కౌన్సిలర్లు శ్రీనాథ్ గౌడ్, అశోక్, పాండురంగారెడ్డి, చంద్రమౌళి, తౌఫిక్, మాజీ సర్పంచ్ శ్రీధర్, రఘునందన్ రెడ్డి మాదిరెడ్డి సమ్మిరెడ్డి, ముప్పిడి వెంకట్ రెడ్డి, నారాల విజయపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, మల్లికార్జున్, రామ్ చందర్, శ్రీశైలం, మధు, రాజు గౌడ్, సర్తాజ్, ప్రశాంత్ కుమార్, ప్రవీణ్ కుమార్, మల్లికార్జున్, ప్రతాప్ రెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, సంతోష్ ఉన్నారు.

# మోకిలా గ్రామంలో విస్తృత ప్రచారం కొనసాగించిన మండల బిజెపి సీనియర్ నాయకులు

## వెంకట్ రెడ్డి, మహిపాల్ రెడ్డి,యాదయ్య, వెంకటయ్య.



శంకర్పల్లి

శంకర్పల్లి మండలం పరిధి మోకిల గ్రామంలో మండల సీనియర్ బిజెపి నాయకులు గడపగడప కు తిరుగుతూ విస్తృత ప్రచారం కొనసాగించారు. వారు మాట్లాడుతూ గత పది సంవత్సరముల కాలంలో నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి పనులను ప్రచారం చేశారు. దేశ రక్షణకు నరేంద్ర మోడీ కట్టుబడి ఉన్నాడు. ప్రపంచ దేశాలు అన్ని మోడీ ప్రభుత్వాన్ని ప్రశంసిస్తున్నాయి. గ్రామ గ్రామాన మరుగుదొడ్లు, సిసి రోడ్లు, స్మశాన వాటిక, రైతు వేదిక, ఉచిత బియ్యం, కరోనా ఇంజక్షన్, ఆయుష్మాన్ భారత్, ఇలాంటి పనులను గల్లి నుండి ఢిల్లీ వరకు మోడీ అభివృద్ధి చేశారు. 500 సంవత్సరాల రామ మందిరం సమస్యను పరిష్కరించాడు. ట్రిపుల్ తలాక్ ను తీసివేసి ముస్లిం మహిళలకు ఎంతో మేలు చేశాడు. అగ్రవర్ణ పేదలకు ఈడబ్ల్యూఎస్ రూపంలో రిజర్వేషన్ కల్పించి వారి పాలిట దేవుడుగా నరేంద్ర మోడీ మారినాడు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, శ్రీకాంత్, మహేష్, నరేందర్ రెడ్డి, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# పని వేళలు మార్పిడికి తక్షణమే చర్యలు తీసుకోవాలి

## సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

దేశంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండగా సింగరేణి యాజమాన్యం వెంటనే కార్మికుల పని వేళల మార్పునకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య సోమవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో ఏర్పడిన వేసవికాలం అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రభుత్వ ప్రకటించిన నిబంధనలను సింగరేణిలో అమలు చేయాలన్నారు. తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి సంస్థ, జాతీయ సంపదను వెలికి తీసే క్రమంలో కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, యాజమాన్యం తక్షిణమే వేసవి ఉపశమన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సంవత్సరం వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని షిఫ్ట్ సమయాలను మార్పు చేసుకోవడం తోపాటు కార్మికులకు వేసవికాలం ఎండ తీవ్రత నుండి ఉపశమనం కలిగించేలా మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయాలన్నారు.అదేవిధంగా షిఫ్ట్ సమయాలు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు పని వేళలు ఉండేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఆరోగ్యానికి సంక్షేమానికి, పెద్దపీట వేస్తామని చెబుతున్న యాజమాన్యం ఆచరణలో సాధ్యమయ్యే పరిష్కార మార్గం ఆలోచించాలని కోరారు. వెంటనే యాజమాన్యం పని వేళలు మార్చాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు అప్పాని శ్రీనివాస్, కార్యదర్శి వి సజంధర్ తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి అంబేద్కర్ భవనంలో బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మగ్గం శిక్షణ



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్ పల్లి

శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కనగల అంబేద్కర్ భవనంలో బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు జర్దోసి మగ్గం వరకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ ఈ. సత్తయ్య సోమవారం ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వయస్సు వారికి ఉచితంగా మగ్గం శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. శిక్షణ సమయంలో ఉచిత భోజన వసతి ఉంటుందని తెలిపారు. మహిళలు 99 49 10 45 15 ఫోన్ చేయాలని తెలిపారు. ఉదయం 10 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు. ఈ వారంలో శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని చెప్పారు. వచ్చేవారు 3 పాస్ ఫోటో లు, ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలని ప్రకటనలో తెలిపారు. వివరాలకు పై నెంబర్కు ఫోన్ చేయాలని చెప్పారు.

# ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు

## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ చివరి తేదీ మే 8

## ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, మే 8 వ తేదీ చివరి తేదీ అని,స్థానిక కలెక్టర్ కార్యాలయంలో , ఆర్డిఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ లలో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. మే 8వ తేదీ తర్వాత ఓటు వేయడానికి అవకాశం లేదని ఇట్టి విషయాన్ని ఉద్యోగులు గమనించగలరని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఫతేపూర్ లో కాంగ్రెస్ గడప గడప ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్ పల్లి

శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని 8వ వార్డ్ లో కౌన్సిలర్ రాములు ఆధ్వర్యంలో సాత ప్రవీణ్ కుమార్, ఎమ్ యాదయ్య గౌడ్ లతో కలసి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఫతేపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు యాదవరెడ్డి, శ్రీనాథ్ గౌడ్, బోజి రెడ్డి, వెంకట్ రెడ్డి, జి. వెంకట్ రెడ్డి, రమేష్ రెడ్డి,మైపాల్ రెడ్డి,సంజీవ, యాదయ్య, గణేష్ రెడ్డి,షార్ఫాదిన్, హరి కృష్ణ, పాల్గొని ఈ కార్యక్రమం ను ముందుకు నాడిపారు గడప గడప కు తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ముందుకు సాగుతుంది అని కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ లను అమలు దిశగా సాగితూ ప్రజలు మద్దతు పొందు తున్నది అని తెలుపుతూ ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమం లో ప్రకాష్ గుప్తా,మోహను, ఎజాస్, శ్రీనాథ్ గౌడ్,అశోక్ కుమార్,పాండురంగారెడ్డి,చంద్రిమౌళి, తాపీక్,ప్రవీణ్, అశోక్, రఘునందన్ రెడ్డి, తదితరులు పాలుగోన్నారు.

# సుస్థిర పాలన.. దేశ భద్రత.. బీజేపీతోనే సాధ్యం

## హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షురాలు రావు పద్మ

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా: సుస్థిర పాలన, దేశ భద్రత బీజేపీ(మోడీ)తోనే సాధ్యమని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. సోమవారం హనుమకొండ 8వ డివిజన్ అధ్యక్షురాలు గోనెల అనురాధ ఆధ్వర్యంలో 8వ డివిజన్ పరిధిలోని ఏనుగులగడ్డ, సుధానగర్, టైలర్ స్ట్రీట్, పోచమ్మగుడి ప్రాంతాలనుండి 53వ బూత్ పరిధిలో వివిధ పార్టీల నుండి భారతీయ జనతా పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు రావు పద్మ, 8వ డివిజన్ ఇన్చార్జి కృష్ణమాచారి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. అనంతరం నూతనంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అసత్య హామీలతో ప్రజలను నమ్మించి, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ను ప్రజలు విశ్వసించడం లేదన్నారు. భారతదేశానికి సమర్థవంతంగా సుపరిపాలన అందిస్తూ, ప్రపంచ దేశాలతో పోటీపడుతూ, దేశ అభివృద్ధిని, భారత ఖ్యాతిని విస్తరిస్తున్న ప్రధాని మోడీ నాయకత్వాన్ని దేశ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. డివిజన్ అధ్యక్షురాలు అనురాధ మాట్లాడుతూ.... బీజేపీ సిద్ధాంతాలకు, మోడీ సురక్షిత పాలనకు, దేశ ప్రజల శ్రేయస్సు కోసం బీజేపీ చేపట్టిన ఎన్నో



సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపట్ల ఆకర్షితులై, వివిధ పార్టీల నుండి ప్రజలు బీజేపీ లో చేరుతున్నారని అన్నారు. బీజేపీ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉండి, వారిని కాపాడుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ గోనెల మహేందర్, జనరల్ సెక్రటరీ బొమ్మసాని అనిల్, పొడిశెట్టి వేణు, మీడియా కన్వీనర్ రవికుమార్, కౌకొండ రవికుమార్, దేవుళ్ళపల్లి రాజ్ కిరణ్, వివేక్, వరుణ్, హేమంత్, నవనీత్, మనోజ్, లోకేష్, నిఖిల్, భరత్, అభినయ్, తేజ్, సుజాత, హేమలత, రాధిక, నాగరాజు, కల్పన, భాను, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పట్నం సునీతా మహేందర్ రెడ్డి గెలుపే ధ్యేయంగా అందరూ కృషి చేయాలి

## డివిజన్ ముఖ్య నాయకుల సమావేశంలో బండి రమేష్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




మల్కాజ్గిరి పార్లమెంట్, కూకట్పల్లి నియోజకవర్గం, అన్ని డివిజన్ల ముఖ్యనాయకుల సమావేశం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏఐసిసి సభ్యురాలు జ్యోతిమని జిల్లా పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి కో ఆర్డినేటర్ వినయ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతిమని మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం చేస్తూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను వివరిస్తూ, రాహుల్ గాంధి ప్రవేశపెట్టిన పాంచ్ న్యాయ్, పాంచ్ గ్యారంటీ, మహిళలకు పెద్దపిట వేయడం జరిగింది, ప్రతి కుటుంబం లోని మహిళలకు సంవత్సరానికి ఒక లక్ష రూపాలు అంటే నెలకి ఎనిమిది వేయిల అయిదువందల రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం నుండి రెండు వేయిల ఐదువందల రూపాయలు కలిపి పదకొండు వేయిలు వస్తాయని, కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసే విధంగా చూడాలని నాయకులకు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసీసీ సభ్యులు సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, నాగిరెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, ఎం డి మొయిజ్, శేరి సతీష్ రెడ్డి, దండుగుల యాదగిరి, గాలి బాలాజీ, డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, ప్రవీణ్, మహేష్ యాదవ్, కృష్ణ రాజపుత్, కుక్కల రమేష్, మధు గౌడ్, పుష్పరెడ్డి, రమాదేవి, జ్యోతి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బోనస్.. ఓ బోగస్

మొదటి పేజీ తరువాయి)..

సాధించుకోగలుగుతామన్నారు. ఇదిలా ఉండగా మన ముఖ్యమంత్రి కి దేవుళ్ళ మీద ఓట్లు.. కేసీఆర్ మీద తిట్లు తప్ప ఇంకేమి రాదన్నారు. స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో తన ప్రాణాలకు తెగించి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఒక పొదరిల్లుగా తీర్చిదిద్దుకున్నామని గుర్తు చేశారు. ముఖ్యంగా బీడీ కార్మికులను ఆదుకొంటున్న రాష్ట్రం కేవలం తెలంగాణ రాష్ట్రమేనని దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో బీడీ కార్మికులను ఆదుకునే ప్రభుత్వాలు లేవని గుర్తు చేశారు. ఈ విషయంలో బిజెపి, కాంగ్రెస్ మాటలు బూటకపు మాటలేనన్నారు. మోడీని వ్యతిరేకించినందుకే నా బిడ్డను జైల్లో పెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో మోడీ ఊహించిన మెజారిటీ ఎట్టి పరిస్థితుల్లో ఉండదని తెలుపుతూ భారత రాష్ట్ర సమితి అధిక స్థానాలు కచ్చితంగా సాధించుకోగలుగుతామని ధీమా వ్యక్తం చేశారు. చివరికి బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కవుతాయని, అందుకే బీఆర్ఎస్ పార్టీ అయితే సమస్యలను సాధించడంలో పేగులు తెగేదాకా కొట్లాడుతుందని, భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి బాజీరెడ్డి గోవర్ధన్ కు ఓటు వేసి గెలిపించుకోవాలని ఆయన కోరారు. ముందుగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ నుంచి నెహ్రూ పార్క్ వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, రాజ్యసభ సభ్యుడు కె. ఆర్. సురేష్ రెడ్డి, మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి జీవన్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా, జిల్లా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతే

మొదటి పేజీ తరువాయి)..

భవిష్యత్తులోనూ అదే విధంగా అభివృద్ధి కొనసాగుతుందన్నారు. ఎక్కడో గేట్లు ఎత్తితే కృష్ణమ్మ ఖమ్మం జిల్లా భూములను తడుపుతుంది అన్నారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారానే ఇది సాధ్యమైంది అన్నారు. ఖమ్మం జిల్లా భూములు సస్యశ్యామలం చేసేందుకు మన ప్రియతమ నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 1400 కోట్లతో రాజీవ్, ఇందిరా సాగర్ ఎత్తిపోతల పథకాలు చేపడితే, బీఆర్ఎస్ ప్రభుత్వం రీ డిజైన్ పేరుతో 25 వేల కోట్లకు అంచనాలు పెంచారు. ఇప్పటివరకు ఎనిమిది వేల కోట్లు ఖర్చు చేసి చుక్క నీరు అందించని దుర్మార్గులు బీఆర్ఎస్ పాలకులు అని డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఇందిరమ్మ ఆధ్వర్యంలో రాజీవ్, ఇందిరా సాగర్ ఎత్తిపోతల పథకాలు పూర్తిచేసి ఖమ్మం జిల్లా రైతుల కాళ్లు కడుగుతామన్నారు. ధనిక రాష్ట్రాన్ని పదేళ్లు బిఆర్ఎస్ పాలకుల చేతిలో పెడితే ఏ ఒక్క నెల మొదటి వారంలో ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేకపోయారు. అబద్ధాల పునాదులపై పుట్టిన బిఆర్ఎస్ ఇంకా అబద్ధాలు మాట్లాడుతోంది. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు బండకేసి బాదిన బుద్ధి రాలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, టీపీసీసీ మెంబర్ పైడిపల్లి కిషోర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, రావినూతల సొసైటీ అధ్యక్షులు మైనేని నారాయణ, కలకోట సొసైటీ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు, వట్టి కొండ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిజాంషుగర్ ఫ్యాక్టరీని తెరిపించే బాధ్యత మాదే..

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండల కేంద్రంలో రోడ్ షోలో పాల్గొన్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐదు సంవత్సరాలు ఎంపీగా ఉన్న అరవింద్ ఒక్క చిన్న ఆర్ఓబి బ్రిడ్జిని తేలేకపోయాడని అన్నారు. కేంద్రమంత్రి అమిత్ షా నిజంషుగర్ ఫ్యాక్టరీ విషయంలో కో-ఆపరేట్గా నడిపిస్తామని తెలపడం ఎంతవరకు సమంజసం ప్రజలు తెలుసుకోవాలి అన్నారు. రైతుల పక్షాన నుంచి మా ప్రభుత్వం నిజాంషుగర్ ఫ్యాక్టరీ తెరిపియడం ఖాయమన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారంగా ఆగస్టు 15లోపు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి తీరుతామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలో ఐదు గ్యారంటీలు ఇప్పటికీ అమలు చేశాం అమలు చేసిన వాటిల్లో లబ్ధిదారులకు లబ్ది అందని ఎడల ఎన్నికల కోడ్ అనంతరం వారికి లబ్ది అందెల చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, తాహెర్ బిన్ హుందాన్, కాంగ్రెస్ నాయకులు,పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# "జెసిబి డ్రైవర్ సతీష్‌కి న్యాయం చేసిన"

## బిఆర్ఎస్ కేవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

## రవిసింగ్ కు కృతజ్ఞతలు తెలియ జేసిన డ్రైవర్ సతీష్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



బొల్లారం మున్సిపల్ పరిధిలోని బొల్లారంలో ఇండస్ట్రీ ఏరియాలో జెసిబి ఓనర్ రవి దగ్గర, సతీష్ అనే కార్మికుడు డ్రైవర్ గ గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... సతీష్ ని ఓనర్ రవి జెసిబి డ్రైవర్ గ తీసివేయడం జరిగింది... సతీష్ కు గత సంవత్సరం నవంబర్, డిసెంబర్ రెండు నెలల వేత్తనం 60/-వేల రూపాయలు రావాల్సి ఉండగా ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్ ని బెదిరించి పంపించేవాడు అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవి సింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ సతీష్ కు జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన జెసిబి ఓనర్ రవి దగ్గరికి వెళ్లి డ్రైవర్ కు రావలసిన గత సంవత్సరం నవంబర్,డిసెంబర్ రెండు నెలల వేత్తనం గురించి మాట్లాడి, డ్రైవర్ సతీష్ కి మొత్తం 60/-వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... డ్రైవర్ సతీష్, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు...

# పలు సమస్యలను డిప్యూటీ సీఎం భట్టికి వివరించిన బీపీ నాయక్



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లుగారిని కలిసి స్థానిక మండలంలోని పలు సమస్యల పైన నివేదికను కాంగ్రెస్ నాయకులు బిపి నాయక్ అందజేశారు. అందులో భాగంగా విద్యుత్ నూతన లైన్ల పునరుద్ధర, త్రాగునీటి సమస్యలు, పంచాయతీ పరిశుభ్రత సమస్యల పైన మరియు కొన్ని గ్రామపంచాయతీలో పశువులకు త్రాగునీటి సమస్యలను గూర్చి వివరించారు. అందుకు ప్రతిస్పందనగా ఈ విషయాల పైన వెంటనే అధికారులతో చర్చించి ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారని ఆయన తెలియజేశారు.

# బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలి

## చేస్తున్న కుటిల రాజకీయాలను ఓటుతో బుద్ధి చెప్పండి

## ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రెండు ఎంపీ స్థానాలు కాంగ్రెస్ వే..

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



స్వాతంత్ర్యానంతరం కాంగ్రెస్ పార్టీ కుల మతాలకు అతీతంగా అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కార్యదర్శి, సీనియర్ నాయకుడు పిట్టల బాలరాజ్ అన్నారు. నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొందరు రఘువీర్ రెడ్డి విజయం సాధించాలన్న ఆకాంక్షతో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలోని పలు నియోజకవర్గాలలో నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలలో భాగంగా మిర్యాలగూడ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర సేవాదళ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు స్వాతంత్ర్య అనంతరం భారతదేశ అభివృద్ధి కోసం, గంగా జమున మత సామరస్యాన్ని కాపాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులకు విశేష కృషి చేసిందని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కార్యదర్శి, నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ పిట్టల బాలరాజ్ వివరించారు. గత పది సంవత్సరాలంగా భారతీయ జనతా పార్టీ దేశాభివృద్ధి కోసం పాటుపడకుండా కేవలం మతాల మధ్య చిచ్చు పెడుతూ, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను కొలుస్తూ, అరాచక విధ్వంసకర పాలనను సాగించిందని, ఎందరో బలిదానాలతో సాధించు కున్న తెలంగాణలో కెసిఆర్ గత పది సంవత్సరాలుగా విధ్వంసకర పాలన నిర్వహించి అప్పుల రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీకి అప్పగించిందని. ఇటువంటి ప్రజావ్యతిరేక పాలన కొనసాగించిన బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులను జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి వారికి బుద్ధి చెప్పాలని బాలరాజు పిలుపునిచ్చారు. అంతేగాక భారతదేశ సంపాదనను గత పది సంవత్సరాలుగా కొందరి చేతిలో పెట్టి వారిని ప్రపంచ కుబేరులుగా చేసిన ఘనత దేశ ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందని వివరించారు. మరోవైపు మతాల మధ్య చిచ్చుపెట్టుతు, ప్రతి సారత్రిక ఎన్నికల్లో ప్రజలను రెచ్చగొట్టే అంశాలను వెలిగిస్తూ పబ్బం కట్టుకుంటున్నారే తప్ప వారి హాయంలో చేసిన దేశాభివృద్ధి, యువతకు ఇచ్చిన ఉద్యోగాలు, అవకాశమందుతున్న ధరల నియంత్రణ, విచిన్నం అవుతున్న ఆర్థిక పరిస్థితి, రాజ్యాంగ సంస్థలను అడ్డుపెట్టుకొని ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికైన ప్రభుత్వాలకు పబ్బం కట్టుకుంటున్న భారతీయ ఇంతా పార్టీ అభ్యర్థిని చిత్తుచిత్తుగా ఓడించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోకుండా, నిరంకుశ పాలనతో రాష్ట్ర ఆర్థిక స్థితిని అప్పుల పాలు చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అభ్యర్థిని ప్రజలు తమ ఓటు ఆయుధంతో కోలుకోని దెబ్బ కొట్టాలని పిట్టల బాలరాజ్ మరో పిలుపునిచ్చారు. చైతన్యవంతులైన నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గాల ప్రజలు జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే నే కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయగలుగుతా మని ఆయన వివరించారు. రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు వేసే ప్రతి ఓటు ఎంతో అమూల్యమైనదని, బిజెపి బిఆర్ఎస్ ప్రలోభాలకు గురై మోసపోకూడదని, భారతదేశ భవిష్యత్తుకు కాపాడేందుకు కంకణం కట్టుకున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి అయ్యేవిధంగా చూడాలని ఆయన కోరారు. 2023 జరిగిన శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పినట్లు గా దేశవ్యాప్తంగా బరిలో ఉన్న బిజెపి అభ్యర్థుల ఓడించి ఇండియా కూటమి కేంద్రంలో అధికారంలో వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో పార్టీ కి ఒక్కలోక్ ఎంపీ స్థానాన్ని కూడా గెలుచుకునే స్థితిలో లేదని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మిర్యాలగూడ, నాగార్జున సాగర్ దేవరకొండ కోదాడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మ రెడ్డి, కుందూరు జై వీర్ రెడ్డి, బాలు నాయక్, ఉత్తమ్ పద్మావతి రెడ్డి, అదేవిదంగా మాజీ మంత్రివర్యులు ఆర్ దామోదర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుల సహాయ సహకారాలతో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కృషి ఫలితంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రెండు లోక లోకసభ స్థానాలతో పాటు, రాష్ట్రం లోని 17 లోక్ సభ స్థానలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ విజయం సాధిస్తారని ఆయన జోస్యం



చెప్పారు. నల్లగొండ లోక్ సభ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, భారీ మెజార్టీ తో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేసారు. అనంతరం మిర్యాలగూడలో ఇంటింటి ప్రచారం ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలొ నల్గొండ జిల్లా అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డి, పార్లమెంట్ కో -ఇంచార్జి కేతిరెడ్డి శకుంతల రెడ్డి, మిర్యాలగూడ మహిళా ఇంచార్జి ఉబ్బపెల్లి ప్రమీల, మండల అధ్యక్షురాలు ఆకుల పరమేశ్వారీ, మిర్యాలగూడ టౌన్ కాంగ్రెస్ పార్టీ ప్రసిడెంట్ నూకల వేణుగోపాల్,డీసీసీ ప్రధాన కార్యదర్శి బాలు, మిర్యాలగూడ సేవాదళ్ యంగ్ బ్రీగెడ్ అధ్యక్షులు మహ్మద్ ఇమ్రాన్, మిర్యాలగూడ టౌన్ యంగ్ బ్రీగేడ్ ప్రసిడెంట్ అశోక్ నాయక్,జెనరల్ సెక్రటరీ వెంకటేష్, సాగర్ యంగ్ బ్రీగెడ్ అధ్యక్షులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066


జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
07-05-2024


# నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారాను

### స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:

నియోజకవర్గ అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని నేను కాంగ్రెస్ లోకి రావడం జరిగిందని స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. సోమవారం ధర్మసాగర్ మండలం, రాంపూర్ గ్రామంలో స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరితో కలసి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య రోడ్ షో నిర్వహించారు. అనంతరం కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ... రాష్ట్రంలో బీఆర్ఎస్ ఓడి పోయాక రోజుకో కుంభకోణం, అవినీతి బయట పడుతున్నా యన్నారు. కల్వకుంట్ల కుటుంబం అవినీతికి పాల్పడింది. ఫోన్ టాపిక్, భూకబ్జాలకు పాల్పడింది. ఉద్యోగాలు ఇస్తామని కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ యువతను మోసం చేసిందన్నారు. లాభాల బాటలో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను, ఆస్తులను ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేసేందుకు మోదీ సర్కారు కంకణం కట్టుకుందన్నారు. 30 సంవత్సరాలుగా నాకు రాజకీయ జన్మ నిచ్చి, నన్ను ఈ స్థానంలో ఉంచిన మీరు, నా బిడ్డ డాక్టర్ కడియం కావ్యను నిండు మనసుతో ఆశీర్వదించి, భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్నర్ మీటింగ్ లో ఎంపీ అభ్యర్థి డా.కడియం కావ్య మాట్లాడు తూ...కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని, 35 ఏళ్ల తర్వాత ఒక మహిళకు అవకాశం వచ్చింది. సేవే లక్ష్యంగా పేదలకు వైద్యం అందించాను. ప్రజలకు మరింత సేవ చేయాలనే లక్ష్యంతో మీ ముందుకు వచ్చాను. మీ గొంతుకగా నేను పార్లమెంట్ లో సమస్యల పరిష్కర దిశగా కృషి చేస్తాను. స్టేషన్ ఘనపూర్ నుండి 2 లక్షల మెజారిటీ ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేశా...

### వరంగల్ ప్రజలారా... ఆదరించి ఎంపీగా గెలిపించండి..

### వరంగల్ పార్లమెంట్ ఎంపీ స్వతంత్ర అభ్యర్థి మంద నరేష్

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:




విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో ఉద్యమాలు చేసి, పదిహేను సంవత్సరాల నుండి విద్యార్థుల పక్షాన అహర్నిశలు పోరాటం చేస్తున్నానని వరంగల్ పార్లమెంట్ ఎంపీ స్వతంత్ర అభ్యర్థి మంద నరేష్ అన్నారు. సోమవారం వర్దన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ప్రచారం నిర్వహించిన అనంతరం మీడియా సమావేశంలో పాల్గొని ఎంపీ అభ్యర్థి మంద నరేష్ మాట్లాడుతూ.... తమ స్వార్ధ ప్రయోజనాల కోసం, అక్రమంగా దోచుకున్న ప్రజా ధనాన్ని కాపాడుకునేందుకు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య, బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్ పార్టీలు మారడం జరిగిందని ఆరోపించారు. పార్టీలు మారే నాయకుల తీరును చూసి ఊసరవెల్లులే సిగ్గుపడుతున్నాయని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన కడియం శ్రీహరి తన కూతురిని ఎంపీ చేయాలని బిఆర్ఎస్ టికెట్ పొంది, గెలవలేం అనుకొని అభివృద్ధి ముసుగులో మళ్ళీ కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ టికెట్ దక్కించుకొన్న దళిత వ్యతిరేకి కడియం శ్రీహరి అన్నారు. ఆయన కూతురు కడియం కావ్యను ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉ ందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి సుదీర్ కుమార్ ఏ రోజు ప్రజల సమస్యల పరిష్కారం కోసం పని చేయలేదని ఆయనకు ఓటు వేస్తే, ఓటు వృధా అవుతుందన్నారు. విద్యార్థి, యువత, నిరుద్యోగుల పక్షాన ప్రశ్నించే గొంతుకగా నిరంతరం సమస్యల సాధనపై కొట్లాడిన తన కూలర్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## కోర్టు ఆవరణలో బీజేపీ ప్రచారం


టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:



జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులను కలిసి, మే13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి, తనను గెలిపించాలని పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ పార్టీ అభ్యర్థి అరూరి రమేష్ విజ్ఞప్తి చేశారు. హన్మకొండలోని జిల్లా కోర్టులో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ పార్టీ అభ్యర్థి అరూరి రమేష్ న్యాయవాదులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, ఎస్సి మోర్చ రాష్ట్ర అద్యక్షులు కొండేటి శ్రీధర్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాతంగి రమేష్ బాబు, సీనియర్ న్యాయవాది అమరెందర్ రెడ్డి, నాయకులు కుసుమ సతిష్, సీనియర్ న్యాయవాదులు సి.విద్యాసాగర్ రెడ్డి, చోల్లేటి రామకృష్ణ, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు కొంగర పూర్ణచందర్, బిజెపి లీగల్ సెల్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఐనవోలు మల్లన్నస్వామికి ప్రత్యేక పూజలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:





ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారికి సోమవారం మాసశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజ లు నిర్వహించడం జరిగిందని ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు. ఈ ఆయన మాట్లాడుతూ శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రుద్రహెూమం, శ్రీ స్వామి వారి కళ్యాణం, ఒగ్గు పూజరులచే పెద్దపట్నం కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉపప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు అయి నవోలు మధుకర్ శర్మ, వేదపండిట్ గట్టు పురుషోత్తం శర్మ, అర్చక సిబ్బంది, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే హౌసింగ్ బోర్డ్ నిర్మాణం..

### కెపిహెచ్బి కాలనీ ఫోర్త్ ఫేస్ వెంచర్ 2 లో సమస్యలు పరిష్కరిస్తాం

### పెద్ద ఎత్తున మహిళా నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన శేరి సతీష్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో పలువురు మహిళ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని అల్వాదయ వర్గాలు ఫేస్ 2 లో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు మహిళా నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా మల్కాజ్ గిరి పార్లమెంటు అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కుమార్తె మనిషా రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. హౌసింగ్ బోర్డ్ కాలనీతోపాటు ఫోర్త్ ఫేస్ లోని వెంచర్ 2 లో నెలకొన్న సమస్యలను ఎన్నికల తర్వాత పరిష్కరిస్తామని అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించి కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణలో స్థిర పడిన 26 కులాలను అన్యాయంగా ఓసి జాబితాలో చేర్చారని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీకి ఆకర్షితులై శెట్టి బలిజ ఉద్యమ నాయకురాలు ధనలక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు సతీష్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఇతర పార్టీల చెందిన పలువురు మహిళా నాయకురాళ్ళు పుష్ప వేణి, కృష్ణ కుమారి, దేవి, పద్మ, లక్ష్మి వారి అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 26 కులాలకు చెందిన వారిని అన్యాయంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఓసి కులాల్లో చేర్పించడం మూలంగా తమకు తీరని అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీలో చేరిన 26 కులాల పోరాట నాయకురాలు ధనలక్ష్మి తెలిపారు. తాము కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సంధ్యారాణి ,టి ప్రవీణ్ కుమార్ , డివిజన్ అధ్యక్షురాలు రజిత, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, మేకలు మైకల్, రాజేష్ గౌడ్, అప్పారావు, సూరిబాబు , అనిల్ రెడ్డి, శేషగిరిరావు, నితీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.,

# దేశం సుస్థిరంగా ఉండాలంటే బిజెపితోనే సాధ్యం..

### వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:



దేశం సుస్థిరంగా ఉండాలి అంటే, మన సంస్కృతి సంప్రదాయాలు కాపాడాలి అంటే అది బిజెపితోనే సాధ్యమని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. జనగామ జిల్లా, స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలో రఘునాథపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో పాల్గొనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ...మోడీ హయంలో భారతదేశంలో రూపురేఖలు మారుతు న్నాయి. అధికారం కోసం కాదు. ప్రజల కోసం ఆలోచన చేసే వ్యక్తి మోడీ. దేశం సుస్థిరంగా ఉండాలి అంటే, మన సంస్కృతి సంప్రదాయాలు కాపాడాలి అంటే అది బిజెపితో సాధ్యమన్నారు. వరంగల్ జిల్లాలో దళితులకు అన్యాయం చేసిన మొదటి వ్యక్తి కడియం శ్రీహరి. పదేళ్ల చంద్రబాబు ప్రభుత్వంలో, ఐదేళ్ల కేసీఆర్ కేబినెట్ లో మంత్రిగా పనిచేశారు. ఒక్కరంటే ఒక్కరికైనా దళితుడికి మేలు చేశారా..? ఒక్క దళితుడికైనా ఏమైనా పదవులు ఇప్పించారా..? అని అన్నారు. నేను వర్ధన్నపేటలో మూడో సారి గెలిస్తే, ఎక్కడ మంత్రి అయితానో అనే భయంతో నన్ను ఓడించడానికి డబ్బులు ఖర్చు పెట్టారు. నా వెనుకే ఉండి, వెన్నుపోటు పొడిచి, నన్ను ఓడించిన వారు ఇవాళ కడియం శ్రీహరి వెంట తిరుగుతున్నారు. దళిత బిడ్డనైన నన్ను ఓడించడానికి సొంత పార్టీలోనే కుంపటి పెట్టిన నీచుడు కడియం శ్రీహరి. మంత్రిగా ఉన్న సమయంలో అనేక మంది దళిత యువకులను ఎన్ కౌంటర్ చేసిన నరరూప రాక్షసుడు కడియం శ్రీహరి అన్నారు. నక్సలైట్లు ఆనాడే కడియం శ్రీహరిని దళితదొర అని పిలిచారు. ప్రజలకు దళిత బిడ్డ కావాలా..? దళిత దొర కావాలా...? కాంగ్రెస్ నేతలు ఆలోచనలు చెయ్యాలి, ఇది వరంగల్ ఆత్మగౌరవానికి సంబంధించిన అంశం. నేను కేవలం బిజెపి అభ్యర్థి మాత్రమే కాదు. నిఖార్సయిన ఉద్యమకారుడిని. నిఖార్సయిన దళిత బిడ్డను. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కూడా ఆలోచించాలి. కడియం కావ్యకు టికెట్ ఇచ్చినందుకే నేను పార్టీని వీడాను. కడియం శ్రీహరిని రాజకీయ సమాధి చేయడానికి కలిసి రావాలని కోరుతున్నాను. నేను వరంగల్ ఎంపిగా గెలిస్తే, వరంగల్ ను దేశంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా మారుస్తాను. వరంగల్ పార్లమెంటు పరిధిలోని అన్ని దేవాలయాలను, చారిత్రక కట్టడాలను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వ నిధులు పట్టుకొస్తాను. వరంగల్ జిల్లాలో టెక్స్ టైల్ పార్కు కోసం కేంద్ర నిధులు తెచ్చే బాధ్యత నాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం..

### చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని భారీ మెజార్టీ తో గెలిపించి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా అందిస్తాం..

### వి.జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి లో భాగమవ్వడానికి,తాను ప్రాతినిధ్యం వహిస్తున్న చేవెళ్ల ప్రాంతపు సమస్యల పై పూర్తి అవగాహనా ఉన్న వ్యక్తిగా,వాటికి పరిష్కారం చూపగలిగే మీ నాయకుడిగా మీ ముందుకు వస్తున్న డాక్టర్. జి.రంజిత్ రెడ్డి కి ఓటు వేయండి.. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆదిత్య నగర్ బస్తీలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి,ఈ నెల 13వ తేదీన ప్రతిఒక్కరు తమ బాధ్యతగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో పది సంవత్సరాల బిజెపి పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని,రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి అనే మాట పక్కకు పెట్టిందని,శేరిలింగంపల్లిలో కేంద్ర ప్రభుత్వంచే ముడిపడి ఉన్న ఎన్నో సమస్యలు పరిష్కరించలేదని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, మరొకసారి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకురావాలని వారు ఓటర్లను విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వం బలపరిచే విధంగా,దేశ భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ ని గెలిపించుకునే దిశగా మనవంతు ప్రయత్నంగా చేవెళ్ల పార్లమెంట్ ని గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వడానికి కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండి ప్రచారంలో పాల్గొనాలని మనవి చేశారు..పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు,తెలంగాణ రాష్ట్రం మన సీఎం ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్దే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,ఆదిత్య నగర్ కాంగ్రెస్ కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు..

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066